RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached
AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

**సెల్: 9247698676**

సంపుటి : 25 || సంచిక :252 || హైదరాబాద్ || ఆదివారం,నవంబర్ 24, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



# సంపాదకీయం

## సమ భాగస్వామ్యంతోనే హింస లేని సమాజం

మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన కోసం నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా విస్తృత క్యాంపెయిన్ చేయాలని 1981లో యునెస్కో ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. 4 దశాబ్దాలు గడిచినా మహిళలపై హింస బహు రూపాల్లో పెరుగుతూనే ఉంది. ఇంటా బయటా మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస వ్యక్తిగత వ్యవహారం కాదు. సమాజం, కుటుంబం, న్యాయ వ్యవస్థ, ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ మహిళలకు న్యాయం, భద్రత కల్పించేలా చర్యలు చేపట్టాలి. కానీ ఆ విధమైన చర్యలు లేవు. స్త్రీల శరీరాన్ని ఒక ప్రాపర్టీగా చూస్తున్నారు. స్త్రీలు 'నో' అంటే వారి అభిప్రాయానికి విలువ, గౌరవం ఇవ్వకపోగా సామూహిక లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, స్వామీజీలు, బాబాలు, న్యాయవాదులు, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారు. వారిపై కేసులు నమోదు కావు. ప్రజాగ్రహంతో నమోదయినా రాజకీయ నాయకుల పలుకుబడితో శిక్షల నుండి తప్పించుకుంటారు. మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు వారి వస్త్రాలు, హావభావాలు, ప్రవర్తన రెచ్చగొట్టే విధంగా ఉండటం వలనే నేరాలు జరుగుతున్నాయని రాజకీయ నాయకులే నిస్సిగ్గుగా వ్యాఖ్యానిస్తున్నారు. నాలుగేళ్ళ చిన్నారుల మీదా అత్యాచారాలు చోటుచేసుకుంటున్నాయి. విధి నిర్వహణలో వున్న కలకత్తా జూనియర్ డాక్టర్ మీదా పాశవిక హత్యాకాండకు పాల్పడ్డారు. దీనికి ఈ పెద్ద మనుషులు ఏం సమాధానం ఇస్తారు? మానవత్వాన్ని మరిచిపోయి మహిళలను సరుకుగా చూపే విష సంస్కృతి కొత్త రూపాల్లో రాజ్యమేలుతున్నది. వ్యాపార ప్రకటనలు, సినిమాలలోనూ వ్యాపార కోణంతో స్త్రీని అసభ్యంగా చిత్రీకరిస్తున్నారు. ఏ వస్తువులు అమ్ముకోవాలన్నా స్త్రీల ఆత్మగౌరవాన్ని, అంగాంగాలను ఎర చూపాల్సిందే! 1986లో అశ్లీల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చినా ఆ తర్వాత సోషల్ మీడియా, టీవీలు, ఇంటర్‌నెట్, యూట్యూబ్ వంటి వాటికి వర్తింపచేస్తూ 2000లో ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ (ఐ.టి) చట్టం చేశారు. ఇందులో సెక్షన్ 67 కింద అసభ్య, శృంగార చిత్రాలను (పోర్నోగ్రఫీ) తీవ్రమైన నేరంగా పేర్కొన్నారు. ఒక మహిళ మీద జరిగిన దాడి ఆమె జీవించే హక్కు పైన, గౌరవంపైన దాడి వంటిది. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుంది. ప్రభుత్వాలు ఘటన జరిగినప్పుడు కంటితుడుపు చర్యలు తప్ప నేరాలను అరికట్టేందుకు నివారణా చర్యలు లేవు. మాదక ద్రవ్యాలు, మత్తు మందులు, అశ్లీల సినిమాలు, సాహిత్యం, సోషల్ మీడియా, సెల్‌ఫోన్‌లో నీలి చిత్రాల వలన వయస్సుతో నిమిత్తం లేకుండా పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు బలవుతున్నారు.గడప లోపలా హింసే మహిళలపై జరుగుతున్న హత్యల్లో 28 శాతం కుంటుంబ సభ్యులే చేస్తున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెప్తున్నాయి. మహిళలు భర్త, సన్నిహిత కుటుంబ సభ్యుల చేతుల్లోనే హతమవుతున్న ఘటనలు ఎన్నో. 2022లో ఆత్మహత్య చేసుకున్న 45,028 మందిలో సగానికి పైగా గృహిణులే వున్నారు. 2022లో భారత్‌లో ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం బాలికలు, మహిళలపై 4,28,000 కేసులు నమోదయ్యాయి. అందులో 7.9 శాతం అత్యాచార కేసులు, 21.8 శాతం భౌతిక దాడులు, 31.8 శాతం గృహ హింస కేసులు నమోదైనట్లు నివేదిక తెలుపుతున్నది. నమోదు కాని కేసులు లెక్కకు మించి ఉన్నాయి. 2030 నాటికి మహిళలకు, బాలికలకు సాధికారిత, లింగ సమానత్వాన్ని సాధించాలని ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఐదవదిగా పేర్కొంది. స్త్రీ పురుషుల మధ్య ప్రాకృతిక విభజనను సామాజిక కోణం నుంచి అర్థం చేసుకోవటానికి బదులుగా... సామాజిక అసమానతలకు ప్రకృతిని అన్వయించి ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అనే ధోరణి సహించరాని విషయం.చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేటాయింపు విషయంలో మన రాజకీయ నాయకులు 1996 నుండి తగవులాడుకుంటూనే ఉన్నారు. ప్రజాస్వామ్య సంస్థలన్నింటిలోనూ స్త్రీలు చురుకుగా పాల్గొనడం సాధికారిత సాధనకు అత్యంత అవసరం. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నిరాఘాటంగా పాల్గొనేంత వరకు వారి హక్కులు నిరాకరింపబడుతూనే ఉంటాయి. బాలికలకు ఉన్నత చదువులు, ఉద్యోగ, నైపుణ్యాలతో పాటుగా పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలి. స్త్రీ పురుష అక్షరాస్యతల మధ్య 17.2 పాయింట్ల తేడా ఉంది. రాజకీయ సాధికారిత సూచికలో భారతదేశం స్థానిక సంస్థల్లో కొంత మెరుగ్గా ఉన్నా విధాన నిర్ణయాలు చేసే పార్లమెంటులో మహిళా ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. 543 స్థానాలలో సుమారు 800 మంది మహిళలు పోటీ చేయగా 74 మంది మాత్రమే ఎన్నికయ్యారు. 2019 కన్నా 4 సీట్లు తగ్గాయి. మొత్తం 13.6 శాతమే. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో పార్లమెంట్‌లో ఆమోదం పొందినా కుంటి సాకులు చెప్తూ అమలు చేయలేదు. బిల్లు అమలైతే 181 మంది మహిళలు లబ్ధి పొందేవారు. న్యూఢిల్లీ వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టు-2024 ప్రకారం భారతదేశం 146 దేశాల్లో 129వ ర్యాంకులో ఉంది. ఈ తిరోగమనం విద్య, రాజకీయ సాధికారితలో క్షీణత ఫలితమే! నాగరిక సమాజానికైనా పునాది మానవ హక్కులే. మహిళల హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు. ఐక్యరాజ్య సమితి 1948 అక్టోబర్ 10 సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన రూపొందించింది. ఆ ప్రకటనలో ప్రజలందరూ వారి జాతి, మతం, లింగ బేధం లేకుండా విద్య, రాజకీయ, ఆర్థిక హక్కులను, మనిషి గౌరవంగా బతకటానికి కావల్సిన హక్కులన్నింటినీ పొందే హక్కును ప్రకటించింది. అయినప్పటికీ జనాభాలో సగభాగంగా వున్న మహిళలు అన్ని విధాలా వెనుకబడే ఉన్నారు. స్త్రీల పట్ల వివక్షను నిర్మూలించేందుకు 1979 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి (యు.ఎన్.ఓ) ఆధ్వర్యంలో జరిగిన సదస్సు స్త్రీల హక్కులు మానవ హక్కులని పేర్కొంది.

స్త్రీ పురుషుల మధ్య అసమానత దేశాభివృద్ధికి ఆటంకం. స్త్రీలు, బాలికల ప్రాథమిక హక్కులు మానవ హక్కుల్లో అంతర్భాగమని, వాటిని ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలంది. సమాజంలోని అన్ని రంగాలలోనూ, అధికారాల లోనూ, నిర్ణాయాత్మక సంస్థలలోనూ మహిళలు సమ భాగస్వాములైనప్పుడే హింస లేని సమాజంతోపాటు, అభివృద్ధి, శాంతి, సమానత సాధ్యమని యు.ఎన్.ఓ వెల్లడించింది. ఆ దిశగా ప్రభుత్వాలు కచ్చితమైన నిర్ణయాలు చేసి అమలు జరపాలి.

# మరో పోరాటానికి సమాయత్తం

కేంద్రంలో బిజెపికి పూర్తి మెజారిటీ రానందున సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. గతంలో అనుసరించిన కార్పొరేట్ అనుకూల విధానాలనే అమలు చేసేందుకు పూనుకుంటున్నది. 2021 డిసెంబర్ తొమ్మిదిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసే సందర్భంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల విధానాలనే మరొక రూపంలో అమలుకు పూనుకుంటున్నది. బడ్జెట్ సందర్భంగా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (డి.ఎ.ఎమ్) పథకాన్ని ప్రకటించింది. ఆ పథకం ప్రకారం 2026 నాటికి 11 కోట్ల మంది రైతులను కార్పొరేట్ కంపెనీలకు అనుసంధానం చేస్తానని ప్రకటించింది. అందుకుగాను ఇప్పటికే భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐ.సి.ఎ.ఆర్) ద్వారా కంపెనీలకు అగ్రిమెంట్లు రాయిస్తున్నది. గత ఏడాది బడ్జెట్ సమావేశాలలోనే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ నిలిపివేసింది. ఈ ఏడాది ధాన్యం గోదాముల కొనుగోళ్ళు నిలిపివేసింది. గోడౌన్లు ఖాళీ లేవని చెప్తున్నది. వాస్తవానికి ఎఫ్.సి.ఐ, సెంట్రల్ వేర్ హౌసింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీల గోడౌన్లు కార్పొరేట్ కంపెనీలకు అద్దెకు ఇచ్చివేసింది. ఏటా పంటల ఉత్పత్తి ఖర్చులు 12 నుండి 15 శాతం పెరుగుతున్నాయని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు 2 నుండి 7 శాతం మాత్రమే పెంచింది. ఈ స్థితిలో పంటల కొనుగోళ్ళ నుండి తప్పుకుని రైతాంగాన్ని మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదలివేస్తున్నది. ఎరువులపై నియంత్రణ తొలగించింది. ఎరువుల ధరలు రైతులకు అందుబాటులో లేకుండా పెరిగిపోతున్నాయి. వ్యవసాయ ఉపకరణాలపై జి.ఎస్.టి భారంగా మారింది. గత ఏడాది సహకార పరపతి సంఘాలను కేంద్రం అధీనంలోకి తీసుకుంటూ చట్టం చేసింది. పరపతి సంఘాలలో పెట్టుబడిదారులు సభ్యులుగా చేరటానికి వారు ఎన్ని షేర్లకు డిపాజిట్ వేస్తే అన్ని షేర్లకు ఓటింగ్ ఇచ్చే విధంగా చట్టం చేసింది. ఈ ఏడాది పరపతి సహకార సంఘాలకు తోడుగా పాల సహకార సంఘాలను, మత్స్య సహకార సంఘాలను దీనిలో చేర్చింది. పేద రైతులు, వృత్తిదారులు సభ్యులుగా ఉన్న సహకార సంఘాలన్నీ పెట్టుబడిదారుల, వడ్డీ వ్యాపారుల హస్తగతం అవుతాయి. వారి స్వలాభాలకే ఉపయోగపడతాయి. ఇప్పటికే పీకల లోతు అప్పులలో కూరుకుపోయి పేద రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు. రైతుల రుణాలు మాఫీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుందని చెప్తున్న ప్రభుత్వం, ఈ కాలంలో కార్పొరేట్లకు రూ.16.50 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసింది. గత నెలలోనే అదానీ కంపెనీకి రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసింది. అటవీ హక్కుల చట్టానికి సవరణ చేసింది. అటవీ భూములన్నీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్ప చూస్తున్నది. పేదల చేతులలో ఉన్న బంజరు భూములను సముద్ర తీరంలోని ఉప్పు కళ్ళాలను కంపెనీలకు అప్పజెప్ప చూస్తున్నది. 2013 భూసేకరణ చట్టం సక్రమంగా అమలుపరచడం లేదు. పేదరికంలో 127 దేశాలలో మన దేశం 112వ స్థానంలో ఉందని సర్వేలన్నీ చెప్తున్నాయి. ఈ స్థితిలో ఆహార భద్రత చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు పరచవలసి ఉండగా బడ్జెట్లో రూ.60,470 కోట్లు కోత విధించింది. ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్నది. ఆరు కోట్ల మంది ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులు తొలగించింది. గ్రామీణ పేదలు ప్రయాణించే పాసింజర్ రైళ్లను రద్దు చేసింది. ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో జనరల్ బోగీలను తీసివేసింది. ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నది. జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటుపరం చేస్తున్నది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలు వేగవంతం చేస్తున్నది. పరిశ్రమలను గనులను, నౌకాశ్రయాలను, రవాణా రంగాలన్నింటిని కారు చౌకగా కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. ప్రభుత్వ రంగాలన్నింటిలోనూ అదానీ, అంబానీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి నిర్ణయించింది. కార్మిక వర్గం 3 సంవత్సరాల నుండి ప్రతిఘటించడంతో ఫ్యాక్టరీని ఇబ్బందులపాలు చేస్తున్నది. ప్రజలు బ్యాంకుల్లో దాచుకుంటున్న డిపాజిట్లు అన్నింటిని కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నది. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు పరచడం లేదు. సుప్రీంకోర్టు చెప్పినా స్కీమ్ వర్కర్లను, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్యకర్తలను కార్మికులుగా గుర్తించడం లేదు. ఎంతకాలం పని చేసినా కార్మికులను పర్మినెంట్ చేయడం లేదు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ట్రైనీ గౌరవ వేతనం పేర్లతో కార్మికులను అత్యంత దోపిడీకి గురి చేస్తున్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం.రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్లు ప్రవేశపెట్టింది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం పోయింది. 12 గంటల పని విధానం అమలులోకి వచ్చింది. పని భారం పెరగడంతో పాటు ప్రైవేట్ పరిశ్రమలలో పని భద్రత లేకుండా పోయింది. ప్రైయివేట్ పరిశ్రమలలో ప్రమాదాలు, కార్మికుల మరణాలు నిత్యకృత్యం అవుతున్నాయి. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం కేంద్ర విధానాలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నది. విద్యుత్ స్మార్ట్ మీటర్లు వ్యవసాయ మోటార్లతో పాటు, గృహ వినియోగదారులకు, చిన్న వ్యాపారులకు ఏర్పాటు చేస్తున్నది. ట్రూఅప్ చార్జీల ప్రీపెయిడ్ చార్జీల పేరుతో రూ.17 వేల కోట్లు భారాలు వేసి వసూలుకు పూనుకుంటున్నది.2023 ఆగస్టు 24న ఢిల్లీలో సమావేశమైన దేశవ్యాప్త కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, సంయుక్త కిసాన్ మోర్చా కమిటీలో వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలోనూ సాధించవలసిన డిమాండ్లను రూపొందించాయి. 2023 నవంబర్ 26 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా మహా ధర్నాలు నిర్వహించింది. 13 మాసాలు పోరాడి చట్టాలను రద్దు చేయించిన అనుభవంతో డిమాండ్ల సాధనకు పోరాటానికి సిద్ధమయ్యింది. రాబోయే మూడు మాసాలలో తమ న్యాయమైన డిమాండ్లను ఆమోదించకపోతే సుదీర్ఘమైన పోరాటానికి సిద్ధమవుతుంది. అందుకు సన్నాహంగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు పిలుపునిచ్చింది. నవంబర్ 26 కార్మికులు, కర్షకులే కాకుండా వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, వృత్తిదారులు, మహిళలు, విద్యార్థులు, యువకులు వినియోగదారులందర్నీ కదిలించటం ద్వారా కేంద్రానికి హెచ్చరిక పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రపంచంలోనే అతి పెద్ద యూనిఫామ్ కలిగిన యువ సైనిక దళం - ఎన్‌సిసి



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

హెచ్. ఎన్. కుంజ్రూ కమిటీ సిఫార్సుల ఆధారంగా 15 జూలై 1948న పార్లమెంట్‌లో 31వ చట్టం ద్వారా 38,500 యువ కెడెట్లతో ప్రారంభమైన నేషనల్ కెడెట్ కోర్ప్స్(ఎన్‌సిసి) లేదా జాతీయ యువసైనిక దళం గత 75 ఏండ్లుగా నేడు 20 లక్షల మంది యువతకు ఎన్‌సిసి శిక్షణనిస్తూ దేశ యువతను సుశిక్షితులను చేయడంలో ఘన విజయాలు నవోదు చేసుకుంటూ నేడు 24 నవంబర్ 2024న (నవంబర్ నాలుగవ ఆదివారం రోజున) 76వ "ఎన్‌సిసి దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నది. ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన యువభారతంలో నేటి యువతకు అవసరమైన క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, నిస్వార్థ సేవానిరతి, దేహదారుఢ్యం, సార్క్ క్రీడల స్ఫూర్తి పెంపొందించడం, యువతను త్రివిధ దళాల పట్ల ఆకర్షించడం, మానసిక వికాసం, బాధ్యతగల పౌరుల నిర్మాణం లాంటి ఉత్తమ గుణాలు అలవడే విధంగా నిర్ధిష్టమైన కార్యాచరణ అమలు చేస్తూ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద యూనిఫామ్ ధరించే యువశక్తిగా ఎన్‌సిసి అందరి మన్ననలు పొందడం హర్షదాయకం. "ఏకత - క్రమశిక్షణ" లేదా "యునిటీ అండ్ డిసిప్లెన్" అనే నినాదంలో ముందుకు సాగుతున్న ఎన్‌సిసిలో ఆర్మీ, నావీ, ఏయిర్ ఫోర్స్ అనే త్రివిధ యువదళాలు ఉన్నాయి.

ఎన్‌సిసి మహోన్నత లక్ష్యాలు: ప్రతి ఏట నవంబర్ మాసం నాలుగవ ఆదివారం రోజున, అనగా 24 నవంబర్ 2024న దేశవ్యాప్తంగా 76వ జాతీయ యువ సైనిక దళం దినోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఎన్‌సిసి శిక్షణ, పాఠ్యాంశాల్లో త్రివిధ దళాల పరిచయం, దేశ మిలటరీ చరిత్ర, యుద్ధ నైపుణ్యాలు, దేశ సమగ్రత, ఆయుధాల శిక్షణ, సాయుధ కవాతులు, జాతీయ సమైక్యత ప్రాధాన్యం, మత సామరస్యం, లౌకిక వాదం, పర్యావరణ పరిరక్షణ, ప్రథమ చికిత్స, యుద్ధనీతి లాంటి అనేక అంశాల్లో బోధనతో పాటు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ పొందిన యువతకు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ ఏ, బి, సి అనే పత్రాలను అందజేస్తారు. ఈ సర్టిఫికెట్లు పొందిన యువతకు పలు ప్రభుత్వరంగ సంస్థలు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శిక్షణలు కల్పిస్తారు.

ఎన్‌సిసి విస్తరణ: ఢిల్లీ ప్రధాన కేంద్రంగా సేవలందిస్తున్న ఎన్‌సిసిలో దేశవ్యాప్తంగా 17 డైరెక్టరేట్లు, 96 ఎన్‌సిసి గ్రూపులు, 684 ఆర్మీ యూనిట్లు, 69 నావల్ యూనిట్లు, 61 ఎయిర్‌ఫోర్స్ యూనిట్ల ద్వారా పాఠశాల (8,9,10 తరగతులు), కళాశాల(11, 12, డిగ్రీ, పిజీ)లకు చెందిన ఎంపిక చేసిన విద్యార్థినీవిద్యార్థులకు శిక్షణ సేవలను అందుతున్నాయి. ఆర్మీ యువతకు ఖాకీ, నావల్ కెడెట్లకు తెలుపు, ఏయిర్‌ఫోర్స్ కెడెట్లకు స్కై బ్లూ రంగు యూనిఫామ్ డ్రస్సులు ఉంటాయి. శిక్షణలో భాగంగా విద్యాలయాల్లో తరగతులు/కవాతులు, శిబిరాల ద్వారా ఆయుధ శిక్షణలు, యూత్ ఎక్సఛేంజ్ పథకాలు లాంటి పలు అంశాలు అమలు పరుస్తారు. నేడు కేంద్ర ప్రభుత్వం చొరవతో గతంలో 14 లక్షల కెడెట్ల నుంచి ప్రస్తుతం 20 లక్షల కెడెట్లకు శిక్షణలు ఇస్తూ, రానున్న రోజుల్లో 30 లక్షల వరకు పెంచడానికి దశాబ్దకాల ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్‌సిసి: నేడు తెలంగాణ/ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఎన్‌సిసి సేవలు హైదరాబాదు కేంద్రంగా ఎన్‌సిసి డైరెక్టరేట్ నాయకత్వంలో ప్రతి ఏట 1.4 లక్షల మంది కెడెట్లు శిక్షణ పొందుతున్నారు. తెలంగాణలో 4 ఎన్‌సిసి గ్రూపులు, ఆంధ్రలో 5 గ్రూపులతో 67 ఎన్‌సిసి బెటాలియన్లు శిక్షణలో నిమగ్నం అయ్యాయి. ప్రతి విద్యార్థికి ఎన్‌సిసి శిక్షణను విధిగా నేర్పించాలనే వాదం ఎంతో కాలంగా వినిపిస్తున్నది. దీనిని వాలంటరీ సంస్థగా కాకుండా కంపల్సరీ శిక్షణగా నేటి యువతకు దేశభక్తిని నూరి పోయాల్సి ఉందనే వాదనలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కొన్ని దేశా?ో విద్యా విధానంలోనే ఇలాంటి శిక్షణలను సెలబస్‌గా అమలు చేయడం, డిగ్రీ తర్వాత కొంత కాలం పాటు తప్పనిసరిగా సైన్యంలో పని తేయడం అమలు జరుగుతున్న విషయాలను మరువరాదు.

ఒక అమాయక యువకుడు లేదా యువతిని బాధ్యతగల ఆకర్షణీయ వ్యక్తిత్వం కలిగిన పౌరుడిగా తీర్చి దిద్దడంలో ఎన్‌సిసి చేస్తున్న కృషిని ప్రస్తుతిద్దాం, మన పిల్లలకు ఎన్‌సిసి శిక్షణను తప్పనిసరి చేద్దాం.

# యాంటీబయోటిక్స్ పట్ల మనకు అవగాహన ఉందా?

ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడి అనాదిగా మనం వింటున్నదే. ఆరోగ్య పరిరక్షణ పట్ల ఈనాడు ప్రజల్లో అవగాహన పెరిగిన మాట కూడా నిజమే. కాని, ఔషధాల వినియోగం విషయంలో మాత్రం బొత్తిగా అవగాహన లేదంటే అతిశయోక్తికాదు. చిన్నచిన్న సమస్యలకే పెద్ద పెద్ద మందులు వాడేస్తున్నారు. ఏకాస్త తలనొప్పి వచ్చినా, జలుబు చేసినా, జ్వరం వచ్చినా, దాన్ని అతిగా ఊహించుకొని, హైడోసు మందులు వినియోగిస్తున్నారు. చిన్నచిన్న సుస్తీలకే యాంటిబయోటిక్స్ వినియోగం సర్వసాధారణమై పోయింది. చాలామంది వైద్యులు వ్యాధి ప్రాథమిక దశలోనే భయంకరమైన యాంటిబయోటిక్స్ సిఫారసు చేస్తున్నారు. అర్హతలేని గ్రామీణ వైద్యులు కూడా స్థాయికి మించిన వైద్యంతో ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు చిన్నచిన్న వ్యాధులకే యాంటిబయోటిక్స్ ను ఆశ్రయిస్తున్నారంటే వీటి వినియోగం ఏస్థాయిలో ఉందో ఊహించవచ్చు. నిజానికి యాంటిబయోటిక్స్ రోగుల పాలిట అద్భుతమైన వరం. సూచించిన పద్ధతిలో, బాధ్యాతాయుతంగా వినియోగిస్తేనే అవి వరంగా పరిణమిస్తాయి. ఇష్టానుసారం, బాధ్యతారహితంగా వాడితేమాత్రం శాపంగా మారి తీవ్రమైన దుష్ఫలితాలకు కారణమవుతాయి. ప్రమాదకరమైన సూక్ష్మక్రిములపై విరుచుకుపడే బ్రహ్మాస్త్రాలుగా పనికొచ్చే ఈ మందులను విచ్చలవిడిగా వాడితే మేలు కన్నా కీడే ఎక్కువ జరుగుతుందని మరువకూడదు. చిన్న చిన్న వైరల్ ఇన్‌ఫెక్షన్లకు సైతం యాంటీబయోటిక్స్‌ను ఇష్టారాజ్యంగా వాడుతూపోతే హానికరమైన సూక్ష్మక్రిములు నిరోధకత పెంచుకొని మొండిఘటాల్లా తయారవుతాయి. అత్యవసర పరిస్థితుల్లో ఔషధాలు సక్రమంగా పనిచేయకుండా అడ్డుకుంటాయి. ఈ పరిస్థితి కచ్చితంగా పెను విపత్తేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) హెచ్చరిస్తోంది. ఈనాడు ప్రజలు ఏకాస్త సుస్తీ చేసినా మెడికల్ షాపుకు వెళ్ళి తెలిసిన మందులు కొనేసుకుంటున్నారు. యాంటిబయోటిక్స్ వాడితే తొందరగా తగ్గుతుందన్న అపోహతో తెలిసినవి కొనడమో, లేక షాపులో అడిగి తీసుకోవడమో మామూలై పోయింది. ఈ క్రమంలో యాంటిబయోటిక్స్ మధ్య ఉండే తేడా తెలియక ఏదిపడితే అది కొనుక్కోవడం జరుగుతోంది. అయిందానికీ, కానిదానికీ యాంటిబయోటిక్స్ విచ్చలవిడిగా వాడడం వల్ల శరీరం వాటికి అలవాటుపడి పోతుంది. దేహంలో రోగ నిరోధక శక్తి క్షీణిస్తుంది. వ్యాధికారక బ్యాక్టీరియా బలం పుంజుకుంటుంది. ఏదైనా కాస్త పెద్దవ్యాధి సోకినప్పుడు ఇక యాంటిబయోటిక్స్ పనిచేయవు. శరీరం వాటికి స్పదించదు, సహకరించదు. ఔషధ ప్రభావాన్ని స్వీకరించదు. మనం అనుకుంటున్నట్లు యాంటిబయోటిక్స్ ఒక్కటే సర్వరోగ నివారిణికాదు. బ్యాక్టీరియాపై మాత్రమే యాంటిబయోటిక్ పనిచేస్తుంది. వైరస్ , ఫంగల్ , ప్రోటోజువన్ లపై యాంటిబయోటిక్స్ పనిచేయవు. అదికూడా అన్నిరకాల బ్యాక్టీరియాపై యాంటిబయోటిక్స్ పనిచేస్తాయని చెప్పలేం. కొన్ని, కొన్ని రకాలపై పని చేస్తాయి. మరికొన్ని చాలా రకాలపై పనిచేస్తాయి. వ్యాధి మూలాన్ని, వ్యాధికి కారణమైన బ్యాక్టీరియాను గుర్తించి, తగిన యాంటిబయోటిక్స్ ను ఎంపిక చేయవలసి ఉంటుంది. మనుషుల్లోనే కాకుండా, పశువైద్యంలోనూ యాంటిబయోటిక్స్ వినియోగం విపరీతంగా పెరిగి పోయింది. ఈ విధమైన విచ్చలవిడి వినియోగంవల్ల వ్యాధి కారక సూక్ష్మజీవులు యాంటిబయోటిక్స్ ను తట్టుకునే శక్తిని (రెసిస్టెన్స్ ) పెంపొందించుకుంటున్నాయి. మన ఔషధ రంగ నిష్ణాతులు ఎంతో శ్రమపడి కనుగొన్నటువంటి యాంటిబయోటిక్స్ ప్రయోజనాలు బూడిదలో పోసిన పన్నీరై పోతున్నాయి. ఈప్రమాదాన్ని పసిగట్టిన ప్రపంచ ఆరోగ్యసంస్థ (%ఔనూ%), ఔషధ రంగ నిపుణులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలోని మూడవ సోమవారం నుండి వారంరోజులపాటు ' ప్రపంచ యాంటిబయోటిక్ అవగాహనా వారోత్సవాలు.' జరుపుతున్నారు. అయినా, ప్రజల్లోనే కాదు, స్వయంగా



వైద్యుల్లో కూడా అవగాహన కొరవడడం వల్ల నిపుణుల హెచ్చరికలు చెవిటివాడి ముందు శంఖం ఊదిన చందం అయిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఈయేడు ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔ ఎ రా%) యాంటీ బయోటిక్స్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా '%జుఎబ- ఞ్వ. ాుఎజశీఞ్వ. ాష్ అశీష%.' నినాదాన్ని ఎంపిక చేసింది. యాంటిబయోటిక్స్ ను అవగాహనతో, వివేకవంతమైన రీతిలో వినియోగించాలని, విచ్చలవిడి వినియోగాన్ని నిరోధించాలని సూచించింది. ఆచరణాత్మకంగా సమస్యను అధిగమించాలని పిలుపునిచ్చింది. కనుక యాంటీబయోటిక్స్ వినియోగం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదు. అవగాహన పెంచుకొని బాధ్యతాయుతంగా వినియోగిస్తేనే వాటిద్వారా సత్ఫలితాలను పొందగలం. అలా కాకుండా యాంటీ బయోటిక్స్ ప్రయోజనాలకు భిన్నంగా, బాధ్యతా రహితంగా వినియోగించడంవల్ల రోగ నిరోధకశక్తి క్షీణించి పోతుంది. వ్యాధికారక సూక్ష్మక్రిములు యాంటిబయోటిక్స్ కు అలవాటు పడి తమ శక్తిని పెంచుకుంటాయి. అందుకని ప్రజలు తప్పనిసరిగా యాంటిబయోటిక్స్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలి. అర్హత కలిగిన వైద్యుల సిఫారసు మేరకే వాటిని వినియోగించాలి.

నైపుణ్యం కలిగిన ఫార్మాసిస్టుల సలహాలూ, సూచనలు కూడా ఉపయుక్తం. వారి సేవలనూ వినియోగించుకోవాలి. ఆరోగ్య భారత నిర్మాణంలో వారుకూడా తమవంతు పాత్రను సమర్ధవంతంగా నిర్వర్తించడానికి ప్రయత్నించాలి. ఔషధ వినియోగంపై, ముఖ్యంగా యాంటిబయోటిక్స్ వినియోగంపై అవగాహనా కార్యక్రమాలు మారుమూల పల్లెల నుండి మొదలు పెట్టి పట్టణాలకు విస్తరింప జేయాలి. ప్రభుత్వ దవాఖానాలు సమర్ధవంతంగా పనిచేస్తే ఈసమస్యను చాలావరకు అధిగమించవచ్చు. మొక్కుబడి కార్యక్రమం కాకుండా చిత్తశుద్ధితో కూడిన కార్యాచరణకు శ్రీకారం చుట్టాలి. ఏదో ఒక రోజో, వారమో కాకుండా ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగే విధంగా ప్రభుత్వం, సంబంధితశాఖ అధికారులు శ్రద్ధ వహించాలి. నిజాయితీగా బాధ్యత నెరవేరిస్తే కొంత కాలానికైనా ' యాంటిబయోటిక్స్ ' వినియోగం పై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉంది.



యండి. జునైద్ ఖాన్

# న్యాయ విజ్ఞాన సదస్సు



దండేపల్లి / మంచిర్యాల,నవంబర్23(వుదయం విలేఖరి): మండల న్యాయ సేవక సంస్థ ఆధ్వర్యంలో నంబాల గ్రామం, దండేపల్లి మండలం, మంచిర్యాల జిల్లా లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా లక్సెట్టిపేట్ జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షెరీఫ్ పాల్గొనడం జరిగింది.అదే విధంగా రైతులకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యం తో, ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టి రైతు చట్టాల మీద పరిపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్, తహసీల్దార్, ఏ.ఓ, ఎస్.ఐ, మరియు గ్రామ మాజీ-సర్పంచ్ గోపతి పుష్ప లత , యూత్ అధ్యక్షులు గోపాతి రాకేష్ మరియు న్యాయవాదులు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మూసి లో చేప పిల్లలను విడదల చేసిన ఎమ్మెల్యే వీరేశం



నకిరేకల్ నవంబర్23(వుదయంప్రతినిధి): నల్గొండ జిల్లా నకిరేకల్ మండలంలోని మూసి ప్రాజెక్టు లో ఉచిత చేప పిల్లలను శనివారం నాడు విడుదల చేసిన నకిరేకల్ ఎమ్మెల్యేవేముల వీరేశం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 లక్షల పైగా చేప పిల్లలను నేడు విడుదల చేశాం అని తెలిపారు.మూసి పరిహారక ప్రాంతంలో చేపలు పట్టే మత్స్యకారులకు ఆర్థికంగా ఉప్పయెగపడే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది అని మూడు రకాల చేప పిల్లలు విడుదల చేశాం,చేపల మీద ఆధారపడిన మత్స్యకారులకు గొప్ప వరం గతంలో మూసి నీరు దోసిల్లతో త్రాగే వారు కానీ నేడు మూసి పూర్తిగా కాలుష్యం ఐపోయింది అన్నారు. ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావాలని ముఖ్యమంత్రి మూసీ ప్రక్షాళన చేపట్టారు .మూసి ప్రక్షాళన ఐతే మత్స్యకారులకు, రైతులకు మెలు జరుగుతుంది. మూసి నీటిలో సూపర్ బాగ్ బ్యాక్టీరియా ఉంది.. దీని తొలగించకుంటే ఇక్కడ మనుషులు మనుగడ ఉండదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారులు పాక్స్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు అలువాలా వెంకటస్వామి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈశా గ్రామోత్సవం ద్వారా నల్గొండ జిల్లాలోని మహిళలు, వాలంటీర్లలో స్ఫూర్తిని పెంపొందింప చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ నవంబర్ 23(వుదయం ప్రతినిధి): ఈశా గ్రామోత్సవం ద్వారా నల్గొండ జిల్లాలోని మహిళలు, వాలంటీర్లలో స్ఫూర్తిని పెంపొందింప చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఈశా గ్రామోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్గొండ జిల్లాలో ఈశా గ్రామోత్సవం నిర్వహించడం సంతోషమని, అందుకు కలెక్టర్ ఈశా ఫౌండేషన్ ను అభినందించారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈశా గ్రామోత్సవ్ లో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయికి, తదనంతరం జాతీయ స్థాయికి వెళ్తే అక్కడ 5 లక్షల రూపాయల ప్రైజ్ మనీ పొందవచ్చు అని తెలిపారు. జిల్లా నుంచి పాల్గొంటున్న క్రీడాకారులు నల్గొండ జిల్లాకు బహుమతి తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు. మనస్ఫూర్తితో, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పనిసరిగా ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కోయంబత్తూర్ లో ఉన్న ఈశా అతిపెద్ద కేంద్రాన్ని సందర్శించే విధంగా జిల్లా మహిళలు, వాలంటీర్లను ఉచితంగా తీసుకువెళ్లేలా ఈశా ఫౌండేషన్ చర్యలు తీసుకోవాలని, దాని ద్వారా నల్గొండ జిల్లాలో మహిళలు క్రీడాకారులకు మంచి స్ఫూర్తి వస్తుంది అని అన్నారు. నల్గొండ జిల్లాను దక్షిణ భారతదేశంలో ఒక మంచి గుర్తింపు వచ్చేలా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సి.హెచ్. విష్ణుమూర్తి, జిల్లా పౌర సంబంధాల ఆధికారి యు. వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్, ఏచూరి శైలజ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్, జడ కోలాటం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని మహిళలకు స్ఫూర్తిని ఇచ్చారు.

# యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

సమయానికి చిన్నారికి రక్త అందించిన యువశక్తి ఫౌండేషన్



నాగర్ కర్నూల్ నవంబర్ 23(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రనికి చెందిన నాలుగు సంవత్సరాల బాబు యశ్వంత్ బోన్ మ్యారోతో నాగర్ కర్నూల్ ఏరియా హాస్పిటల్ అడ్మిట్ అవ్వడం జరిగింది. ఆపరేషన్ కోసం బాబుకు వెంటనే బి పాజిటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ తెలియజేయడంతో బ్లడ్ దొరకక కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో వెంటనే స్పందించిన యువ శక్తి ఫౌండేషన్ రక్తదానం చేసి చిన్నారి ప్రాణాలకు అండగా నిలబడింది.రక్త దాతను అభినందించారు. అత్యవసర సమయంలో రక్తం కావాల్సినవారు 99088062 85 లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు,సభ్యులు మరియు ల్యాబ్ టెక్నీషియన్ బసంత్ పాల్గొన్నారు.

# అనాధ అయిన అనిల్ కు సిపిఎం నాయకుల ఆసరా.

## ప్రజా ప్రతినిధులు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించాలని విన్నపం.




భూపాలపల్లి ,నవంబర్23(వుదయం ప్రతినిధి): భూపాలపల్లి పట్టణంలోని భాస్కర్ గడ్డ 11వ వార్డులో నల్ల గుంట నుంచి వలన వచ్చి12 సంవత్సరాలుగా నివసిస్తున్నారు ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులను కూడా ఆ ఇద్దరు సోదరులు కోల్పోయారు యధవిధంగా జీవనం కొనసాగిస్తున్న కాలినేని సందీప్ అనే సోదరుడు అనారోగ్య కారణంతో చనిపోవడంతో తల్లిదండ్రులను సోదరుడిని కోల్పోయి ఒక్కడైనా అనిల్ కు ఎటువంటి ఆధారం లేకపోవడంతో హృదయ విదారకర దుస్థితిని చూసి చలించిన సిపిఎం పార్టీ నాయకులు బందు క్రాంతి సుజాత దంపతులు నిత్యవసర సరుకులు అందించి ఆసరాగా నిలిచారు వారికి కనీసం ఆధార్ కార్డు రేషన్ కార్డు కూడా లేవని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని ఆ కుటుంబానికి చేయూతను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య కుమారులతోపాటు తదితరు పాల్గొన్నారు.

# ఆరబెట్టిన వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తరలించాలి.



జన్నారం,నవంబర్ 23(వుదయం విలేఖరి) రైతులు వరి ధాన్యంలో తప్ప,తాలు లేకుండా తేమ శాతం 17 ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పొనకల్ క్లస్టర్ ఏఈఓ త్రిసంధ్య అన్నారు.బాదంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున ఉదయం ఆమె పరిశీలించారు.గ్రామంలో హార్వెస్టింగ్ జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి హార్వెస్టింగ్ సమయంలో హార్వెస్టర్ ఫ్యాన్ ఆర్పిఎం స్పీడు 19 ఉండేలా చూసుకోవాలని దీని వలన తప్పా,తాలు రాదని అలాగే పొలాల్లో రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని,అలా కాల్చడం వలన భూమిలోని సూక్ష్మజీవులు నశించిపోతాయని,భూమి సారవంతం దెబ్బతింటుందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ కేంద్ర నిర్వాహకులు,రైతులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు...



కోరుట్ల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం కథలాపూర్ మండలం ఊట్పల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వ నమోదు చేయించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల మారుతి ఊట్పల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు నరేష్ గంగాధర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మీడియా సమాజానికి అద్దం లాంటిది

## మీడియా సమాజానికి పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






నల్లగొండ నవంబర్ 23(వుదయం ప్రతినిధి): ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమాజానికి అద్దం లాంటిదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో జిల్లా ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మంచితో పాటు, కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరఫున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మీడియా సమాజానికి పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయం తనతో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టిలో ఉందని , ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

నల్గొండ జిల్లాకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు, నల్గొండ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గౌరవాధ్యక్షులు కృష్ణారెడ్డి, ట్రెజరర్ గుండాల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు, పలువురు బ్యూరో రిపోర్టర్లు, స్టాఫ్ రిపోర్టర్లు, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ నవంబర్ 23(వుదయం ప్రతినిధి) గురుకుల పాఠశాలల్లో ఖచ్చితమైన మెనూను పాటించాలని, సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు వండి వడ్డించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ బీసీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు.మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు వండిన భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్నారా, అని విద్యార్థులను అడగగా వారు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు. పాఠశాలలోని స్టోర్ రూమ్ ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో పరిశుభ్రతను పాటించి క్రమపద్ధతిలో సరుకులను అమర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిద్రిస్తున్న డార్మెటరీ హాల్ ను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.విద్యార్థులు అనారోగ్యంపాలు కాకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు మెడికల్ కిట్స్, మందులు, కనీస అవసరాలు అందుతున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో విద్యార్థులు చదువుకునే స్టడీ రూంను పరిశీలించారు. విద్యార్థులకు అందించాల్సిన కనీస వసతులు, భోజనాలను కూడా అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో బాధ్యత గల ఫుడ్ సూపర్వైజర్, విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిల్లలకు వండిపెట్టే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు రిజిస్టర్లో తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజి పడొద్దన్నారు.

బియ్యం కానీ కూరగాయలు బాగు లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లేట్లు, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, డైలి రిజిస్టరు ఖచ్చితంగా నిర్వహించాలని వాటిలో ఫుడ్ సూపర్వైజర్ తో పాటు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు ఉండాలని ఆదేశించారు.

## విశ్వకర్మ మన్మయ సంఘం తాలూకా అధ్యక్షుడిగా సత్యనారాయణ చారి



కల్వకుర్తి నవంబర్ 23 (వుద యం ప్రతినిధి ) విశ్వకర్మ మన్మయ సంఘం కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడిగా చెన్నోజు సత్యనారాయణ చారి నియామకమయ్యారు ఈ మేరకు హైదరాబాదులోని రాష్ట్ర విశ్వకర్మ మన్మయి సంఘం అధ్యక్షుడు కృష్ణమాచారి చేతుల మీదుగా నియామక పత్రం చేశారు ఈ సందర్భంగా నూతనంగా తాలూకా అధ్యక్షునిగా ఎన్నికైన సత్యనారాయణ చారి మాట్లాడుతూ విశ్వకర్మ మన్మయ సంఘం కులస్తులందరి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు నూతన అధ్యక్షునికి నియోజకవర్గంలోని ఆయా మండలాల విశ్వకర్మ మన్మయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

# ఎన్.సి.సి. విద్యార్థుల సేవలు దేశానికి ఎంతో అవసరం

## - సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న




హనుమకొండ, నవంబర్ 23(వుదయం జిల్లా ప్రతినిధి) : కళాశాల స్థాయినుండే ఎన్.సి.సి. లో చేరి క్రమశిక్షణతో ఎదిగే విద్యార్థుల సేవలు మనదేశానికి ఎంతో అవసరమని మానవ అక్రమ రవాణా వ్యతిరేక యూనిట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న అన్నారు. ఎన్. సి.సి. దినోత్సవం సందర్భంగా పింగళి డిగ్రీ, పి.జి కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకన్న మాట్లాడుతూ.. కళాశాలస్థాయినుండే ఎన్. సి.సి.లో చేరిన వారికి ఉత్తమమైన క్రమశిక్షణ అలవాడుతుందని అన్నారు. దేశభక్తి, నీతినిజాయితీతో సేవాలందించేవారికోసం ఈ సమాజం ఎదిరిచూస్తున్నదని అన్నారు. విద్యార్థులు మానవ అక్రమరవాణా పట్ల, సంఘవిద్రోహక శక్తులపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరో అతిథిగా పాల్గొన్న సి.డబ్ల్యూ.సి సభ్యులు కజాంపురం దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఏర్పరచుకున్న ఉత్తమమైన లక్ష్యాలకనునంగా కృషిచేసి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని, ఎలాంటి అవాచనీయ సంఘటనలు ఎదురైనా గమ్యంవైపే పయనించే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమానికి అదక్షత వహించిన ప్రిన్సిపాల్ మురళీధర్ గారు మాట్లాడుతూ.. ఎన్. సి.సి. ద్వారా నిరంతకృషి, పట్టుదల క్రమశిక్షణ అలవరచుకున్న మీరంతా అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో.. ఎన్. సి.సి. విద్యార్థులు సేవాగునాన్ని, దేశభక్తిని చాటే చక్కటి ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏన్. సి.సి. ఇంచార్జ్ సువర్ణ, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని అకాడమిక్ కోఆర్డినేటర్ అరుణ మరియు ఎన్. సి.సి. సీనియర్ అండర్ ఆఫీసఆఫీసర్, జూనియర్ అండర్ ఆఫీసర్ క్యాడట్స్ పాల్గొన్నారు.

## క'వనం

క'వనానికి' ఆధారం
తల్లి వేరు లాంటి కవన 'వస్తువు'
సరి పోలికల శాఖోపశాఖలు
సుగంధ పరిమళ ఆర్ద్ర పూరేకులు..
మనసును దోచే పద పరిమళాలు
రాలిన ఆకులే అక్షర జ్ఞాపకాల్ని..
పోగు చేసుకొని భావ వ్యక్తీకరణలు
క'వన' నిర్మాత సృజన వికాసాన్ని..
నూరిపోసే కవితా సత్తువ పూరేకులు
వనం పాదచారికి పసందుల విందులు
కవనం పాఠకుడికి మానసికోల్లాసాలు
తోటంతా సప్త వర్ణాలు పుష్పాలు
(క)వనమంతా అక్షర అల్లికల సుగంధాలు
కవన సంపుటి సుభావనల వడ్డింపులు
కవితంతా కమ్మటి, చేదుల మేళవింపులు
కవనం జీవితకాలం అనంతం
వనం శాశ్వతం, రాలే పూలే తాత్కాలికం !

మధుపాళీ

# మద్నూర్ మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు..



జుక్కల్ నియోజకవర్గం ,నవంబర్23(వుదయం ప్రతినిధి): కామారెడ్డి మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు..మద్నూర్ మండలంలోని గ్రామాల నాయకులు,కార్యకర్తలు గ్రామ సమస్యల గురించి ఎమ్మెల్యే గారితో చర్చించడం జరిగింది..అంగన్వాడీ భవనాలు ,సబ్ స్టేషన్,విద్యుత్ స్తంభాలు, నీటి సౌకర్యం,రోడ్లు,కాంపౌండ్ వాల్స్ , పాఠశాల భవనాలు ,డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చుతామన్నారురాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు..పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# మానసిక ప్రశాంతతకు సత్యసాయి బోధనలు ఆచరణీయం

## – పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ




శేర్లింగంపల్లి,నవంబర్23(వుదయం ప్రతినిధి): మానవసేవే మాధవసేవ అని చాటి చెప్పిన గొప్ప దైవ స్వరూపులు సత్య సాయి బాబా అని పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంతి నగర్ లో గల సత్య సాయి బాబా మందిరాన్ని ఆయన సందర్ సించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతి మనుగడకు, క్రమశిక్షణకు సత్యసాయి ప్రవచనములు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి మానవునిలోని భగవంతుని చూడాలని ధర్మ మార్గంలో అందరూ పయనించాలని ఆయన ఎన్నో బోధనలు చేశారు. ఈ ఉత్సవాలలో పాల్గొనడం తనకు ఎంతో సంతోష దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ట్రస్టు సభ్యులు మరియు నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, గంగాధర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై జోనల్ కమిషన్ కలిసిన రవి కుమార్ యాదవ్



శేర్లింగంపల్లి,నవంబర్23(వుదయం ప్రతినిధి) : డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ఎటు చూసినా మురికి నీరు ప్రవహిస్తూ రోడ్ల దుస్థితి దయనీయంగా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డినీ వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ మరియు లింగంపల్లి డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, ప్రతి కాలనీలోనూ డ్రైనేజీ మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుందని తద్వారా తీవ్ర దుర్గంధంతో ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉంటున్నారని, సమస్యల పట్ల కనీసం దృష్టి సారించడం లేదని ఆయన తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీ స్థలాలలో అక్రమంగా పుట్టుకొస్తున్న వ్యాపార సముదాయాలను అరికట్టాలని అరికట్టాలని ఆయన కోరారు. స్థానిక కార్పొరేటర్లు కనీసం ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకోవటం లేదని ఆయన వాపోయారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లేష్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయ సాగర్, పార్టీ నాయకులు వసంత కుమార్ యాదవ్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 23(వుదయం ప్రతినిధి)విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్ లను తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉన్నదని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి స తీసుకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారి తో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, శీతాకాలం దృష్ట్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించారని మరొక జత యూనిఫామ్ అందించాలని డిఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమ అధికారి కలిసిన నల్ల భారతి బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షురాలు.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 23.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (బి ఆర్ టి యు ) రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం లో ఈవో రేవతి ని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో మరియు అన్ని ప్రాజెక్టులలో ఆగస్టు నెల వరకు కూరగాయలు గ్యాస్ బిల్లలు వచ్చాయని నర్సంపేట ప్రాజెక్టులో మాత్రం 2024 జనవరి నుండి ఇప్పటివరకు 11 నెలలు గడుస్తున్న బిల్లులు రాలేదని, బిల్లులు రాకపోవడంతో చేతి నుండి డబ్బులు చెల్లించి వంట చేయాల్సి వస్తుందని ఈ సమస్య పరిష్కారం కోసం ప్రాజెక్ట్ లెవెల్ లో కూడా వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. పోషణ్ ట్రాకర్ లో 2022 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు ఈవెంట్స్ డబ్బులు రాలేదని చాలీచాలని వేతనాలతో గౌరవ వేతనం పేరుతో అనేక ఇబ్బందులతో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించాల్సి వస్తుందని, సరైన టైంలో బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పెండింగ్ బిల్స్ వెంటనే ఇప్పించాలని కోరారు. బి డబ్ల్యు ఓ ని కలిసిన వారిలో ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి బత్తిని శిరీష, అధ్యక్షురాలు రమాదేవి, ప్రాజెక్ట్ నాయకురాలు సుజాత, సచీదేవి తదితరులు ఉన్నారు.

# జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన గోలి సాయికుమార్ కు సన్మానం



జన్నారం,నవంబర్ 23(వుదయం విలేకరి) జన్నారం గ్రామంలో ప్రభుత్వ ఇంగ్లీష్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన గోలి సాయికుమార్ ను గ్రామ మాజీ ఉపసర్పంచ్ జంగం రవి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సాయికుమార్ గత గురువారం రోజున సాయంత్రం ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఉద్యోగ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 50వ ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శనివారం గ్రామంలో గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యశోద భాస్కర్,నరేష్,ప్రశాంత్, మునీందర్ గౌడ్,అనిల్, రాజేష్ గౌడ్,రాజేందర్ గౌడ్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీ పథకాలనుకళాజాత రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శన



చెన్నూరు ,నవంబర్23(వుదయం ప్రతినిధి): చెన్నూరు మండలంలోని కత్తెరసాల రంగరాజు పల్లి చెన్నూరు గ్రామాలలో ప్రజా విజయోత్సవ కళాజాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు అందిస్తున్న విధానాన్ని కళాకారులు ఆటపాటల ద్వారా వివరించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిదని ప్రతి ఇంటికి 28 ఓట్ల ఉచిత కరెంటును అందజేస్తుందని, 500 కే సబ్సిడీ కింద రైతు రుణమాఫీ ద్వారా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేసిందని, 50 వేల ఉద్యోగాలను అందజేసిందని రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా 6 గ్యారంటీ పథకాలను అందించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కళాకారులు తమ ఆటపాట ద్వారా వివరించడం జరిగింది తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ముల్కల్ల మురళి, వెల్తురు పోశం, వడకపురం రవికుమార్, కొప్పర్తి రవీందర్, సత్యనారాయణ, బీర్పూర్ శ్రీనివాస్, లింగంపల్లి రాజేష్, చేగొండ నిరోషా ఇతరులు పాల్గొన్నారు

# నూజివీడు “శ్రీ అన్నపూర్ణ” తో రైతుకు అధిక లాభం

## –ఆర్ ఎం శ్రీకాంత్ రెడ్డి.



లక్షెట్టిపేట నవంబర్ 23:( వుదయం ప్రతినిధి):- నూజివీడు “శ్రీ అన్నపూర్ణ-7373” వరి పంట వేయడంతో రైతులకు అధిక లాభం వస్తుందని ఆర్ ఎం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో నూజివీడు అధ్వర్యంలో బొప్పు బాపన్న వరి పంట పై మేగా క్షేత్ర ప్రదర్శన కు ముఖ్య అతిథి గా బలగం ఫేమ్ దిగుంటి కొమరమ్మ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నూజివీడు కంపెనీ ఆర్ ఎం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.రైతులందరూ నూజివీడు వారి “శ్రీ అన్నపూర్ణ-7373” వరి విత్తనాలు వాడడం వల్ల రైతులకు అధిక లాభం జరుగుతుందని అన్నారు. నూజివీడు వరి విత్తనాలు రైతులు కోసం తయారు చేయబట్టి 50 సంవత్సరాలు గడిచిందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రతి విత్తనాలను తయారుచేయడం జరుగుతుందని అన్నారు. నూజివీడు విత్తనాలు గాలికి కింద పడకుండా గట్టిగా ఉంటాయన్నారు. ఈ విత్తనాలను వాడడంతో రైతుకు అధిక దిగుబడి వస్తుందని అన్నారు. అంతేకాకుండా “శ్రీ అన్నపూర్ణ” అనే వరి రకం పెద్ద గోలుసుతో 140 రోజుల కాలంలో పంట చేతికి వస్తుందని “ శ్రీ అన్నపూర్ణ-7373” అనే సూపర్ ఫైన్ సన్న రకం వరి విత్తనాలు లో అందుబాటులో ఉంటుందన్నారు. నూజివీడు శ్రీ అన్నపూర్ణ తో సాగు ఖర్చు కూడా తగ్గుతుందని రైతులకు సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఏఎస్ఎమ్ రాజ బాబు, ఎండీఓ వేణుగోపాల్,ఎమ్ఓ రాజేశ్ రెడ్డి,ఎండీఓ శిరీష్ డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏం జె ఎఫ్ మండల అధ్యక్షులు గిద్దే ఎలయ్య.



రాయపర్తి నవంబర్23 (వుదయం ప్రతినిధి):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి పాల్గొని మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి మాట్లాడుతూ,డిసెంబర్ 19న హైదరాబాదులో నిర్వహించబోయే రాష్ట్ర సదస్సుకు మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల, నియోజకవర్గ,సభ్యులు, అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో జర్నలిస్టుల హక్కుల సాధనకై మాదిగ జర్నలిస్టుల ఫోరం జాతీయ కమిటీ తరఫున అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు ప్రకటించాలని ఆ సమావేశంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం తీర్మానం చేయబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎం జి ఎఫ్ మండల కమిటీ అధ్యక్షులుగా గిద్దే ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బిర్రు నాగరాజు, కోశాధికారిగా ఐత లక్ష్మణ్ ని నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు గిద్దే ఎల్లయ్య మాట్లాడుతూ, నా మీద అభిమానంతో నమ్మకంతో ఉంచి మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా, రాష్ట్ర, జాతీయ,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) కేజీబీవి విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను హెచ్చరించారు. మామడ మండల కేజీబీవి పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె సందర్శించారు. ముందుగా తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేజీబీవి ప్రత్యేక అధికారి, మండల ఎంపిడిఓ లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వాడాలన్నారు. విద్యార్థులందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు మాత్రమే అందించాలని తెలిపారు. వసతి గృహాలలో త్రాగునీరు, వంటగది, స్నానపు గదులు, మరుగుదొడ్లు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, కేజీబీవి ప్రత్యేకాధికారి జ్యోతి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో బిజెపి ఘనవిజయం, సంబరాలలో బిజెపి నాయకులు




సంగారెడ్డి జిల్లా, అమీన్పూర్ ,నవంబర్23(వుదయం ప్రతినిధి): ఈరోజు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భముగా ఈరోజు అమీన్పూర్ మండలం బీహెచ్ఈఎల్ మెట్రో యాక్సిస్ ఓం కాలనీలా మెయిన్ రోడ్డు చౌరస్తాలో ఈర్ల రాజు ముదిరాజ్ అమీన్పూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటూ ప్రజలకు కార్యకర్తలకు స్వీట్లు తినిపిస్తూ ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈర్లరాజు ముదిరాజ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలియజేస్తూ అదేవిధంగా ప్రజలు నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ మహారాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీకి భారీ విజయాన్ని ప్రజలు కట్టబెట్టారు అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి ఓటేసి రాష్ట్రంలో అధికారం తీసుకురావడానికి కృతనిచ్చేయంతో ఉన్నారని తెలియజేస్తున్నాను మనదేశం ప్రపంచ దేశంలో గుర్తింపు పొందాలన్నా అభివృద్ధి చెందాలన్నా సనాత ధర్మం కాపాడాలన్న యువతకు ఉద్యోగాలు రావాలన్నా రైతులు గౌరవంగా బతకాలన్న భారత దేశంలో భారతీయ జనతా పార్టీ అవసరమని తెలియజేస్తున్నాను ప్రజలందరూ నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరచాలని కోరుకుంటున్నాను ....ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు అంజి రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మండల ఉపాధ్యక్షులు శ్రీహరి, శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్ బీజేపీ పార్టీ యువ మోర్చ అధ్యక్షులు వెంకటేష్, కిసాన్ మోర్చ అధ్యక్షులు వీరాంజనేయులు , మండల సెక్రెటరీలు రాజు, శ్రీధర్ కోశాధికారి రాకేష్, బీజేవైయం జనరల్ సెక్రటరీ ఈర్ల లిఖిల్ బూత్ అధ్యక్షులు నాగేంద్ర, రంజిత్, బాల్రాజ్, మరియు కార్యకర్తలు రమంజి పాలుగొనడం జరిగింది.

# అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, నవంబర్ 23(వుదయం ప్రతినిధి) అంగన్వాడీల్లోని చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని నాయిడివాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛమైన త్రాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అంగన్వాడి పరిసరాలలో దోమలు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రపరచాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని తెలిపారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్య స్థితి లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువు ఇతర వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

అనంతరం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. తరగతి గదుల్లో సున్నాలు వేయించి అన్ని వివరాలు తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరిశీలనలో సిడిపిఓ నాగమణి, తాహసిల్దార్ రాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి

-గోపీనాథ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి-వనపర్తి జిల్లా అధ్యక్షుడు

-ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కి వినతిపత్రం





వనపర్తి నవంబర్23(వుదయం ప్రతినిధి):కొత్త పెన్షన్లు లేక అర్హులకు రాక గోసపడుతున్న వారి సమస్యలను పరిష్కరించాలి,అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించాలి,స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వికలాంగ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి,ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్లు 6వేలకు పెంచాలి,వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెన్షన్ల పెంపుకై - ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గారికి వినతిపత్రం అందజేశారు,మద్దతుగా నిలిచిన వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ, బిజెపి బిఆర్ఎస్ పార్టీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ల **జిల్లా నాయకులు,**

వనపర్తి జిల్లా : శనివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ ఆధ్వర్యంలో

ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా జిల్లాలోని అన్ని మండలాల్ల వికలాంగుల కమిటీ అధ్యక్షులు,వితంతువులు,వృద్ధులు పాల్గొని జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న వారి డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కరించే దిశగా వినతి పత్రం అందజేశారు.వీరికి మద్దతుగా ఎమ్మార్పీఎస్,విహెచ్ పిఎస్ వ్యవస్థాపక వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ నాయకులు బిజెపి ఎం ఎస్ పి బిఆర్ఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ మరియు ధర్మ సమాజ పార్టీ నాయకులు పాల్గొని వికలాంగులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగిరి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పురుషోత్తంరెడ్డి,గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త,ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మహారాజ్ గార్లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ముఖ్యమంత్రి తెలంగాణ రేవంత్ రెడ్డి రాకముందు వికలాంగులకు వృద్ధులకు, వితంతువులకు,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, వికలాంగులను వృద్ధులను వితంతులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు కరెక్టు కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు,ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం భవిష్యత్తులో తీసుకుపోయే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటూ,వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో,తగుల వెంకటస్వామి మాదిగమంద నరసింహ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీఎం ఎస్ పి వనపర్తి జిల్లా నాయకులు గట్టు స్వామి మాదిగ ,ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కో కన్వీనర్ జామ ప్రభాకర్ శెట్టి, వి హెచ్ పి ఎస్ గౌరవాధ్యక్షులు ఎం శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులుకృష్ణవేణి వి హెచ్ పి ఎస్ మహిళా అధ్యక్షురాలు,పి శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ పట్టణ అధ్యక్షులు గంధం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి గుట్ట శేఖర్,గంధం లక్ష్మయ్య, నాగశేషు, చంద్రయ్య, అన్నపూర్ణ ప్రమీల మధు తదితరులు పాల్గొన్నారు...

# వర్గ విభేదాలతో కాంగ్రెస్ పార్టీ సతమతం... క్యాడర్ లో అయోమయం



శాసన సభ్యులు అరిక పూడి గాంధి



లింగంపల్లి ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

శేర్లింగంపల్లి ,నవంబర్23(వుదయం ప్రతినిధి): రాజకీయాలలో గడచిన ఆరు నెలలలో గణనీయమైన మార్పు చోటుచేసుకున్నాయి. సార్వత్రిక ఎన్నికల ముందు బి ఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచింది. గడచిన ఎన్నికలలో అను హ్యంగా కాంగ్రెస్ పార్టీ తరపున మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని ఎన్నికల బరిలో నిలిచి అందర్నీ ఆశ్చర్యపరిచారు. అప్పటివరకు తమకు ప్రత్యర్థి లేరని భావించిన అరికపూడి గాంధీకి తన సొంత పార్టీలో ని వ్యక్తి బరిలో నిలవటం మరియు స్థానిక నాయకుడు కావడం తో ఆయన వ్యూహాలకు పదును పెట్టవలసి వచ్చింది. ఎన్నికల బరిలో నిలిచిన జగదీశ్వర్ గౌడ్ కి ఒక వర్గం నాయకులు ప్రోత్సహించడం వల్ల, ప్రభుత్వ వ్యతిరేక ఓటు తనకే వస్తుందని ఆయన భావించారు. ఎన్నికలకు తక్కువ సమయం ఉండటం తోపాటు కార్పొరేటర్ల బలం కాలనీవాసులఅండ అరికపూడి గాంధీకి కలిసొచ్చే అంశంగా మారింది. రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా ఉండటంవల్ల విస్తృతమైన క్యాడరుతో ప్రతి డివిజన్ పై పట్టు కలిగి ఉండటంతో ఆయన విజయం నల్లేరు బండి మీద నడకలాగా సాగింది అని చెప్పవచ్చు. స్థానిక నేతగా జగదీశ్వర్ గౌడ్ నిజాయితీ నిబద్ధతగా ఉన్నప్పటికీ అరికపూడి గాంధీ పనితనం ముందు ఆయన నిలబడలేకపోయారని అందరూ భావిస్తున్నారు. ఎన్నికలు ముగిసిన అనంతరం మంచి మెజార్టీతో అరికెపూడి గాంధీ మరొకసారి శాసనసభ్యులుగా శేర్లింగంపల్లి లో నిలిచారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అందుకొని ప్రభుత్వాన్ని స్థాపించగలగటంతో ఓటమి చెందినప్పటికీ శేర్లింగంపల్లిలో జగదీశ్వర్ గౌడ్ నాయకత్వానికి డోకా లేదని అందరూ భావించారు. రాష్ట్ర రాజకీయాలలో జరిగిన మార్పులకు అనుగుణంగా ఆ ప్రభావం శే లింగంపల్లి నియోజకవర్గం పైన కూడా పడింది, బి ఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికలలో గెలిచిన అరికెపూడి గాంధీ అధికార పార్టీ కాంగ్రెస్లో చేరడం జరిగింది. అప్పటిదాకా బి ఆర్ఎస్ పార్టీలో పని చేసిన నాయకులు మరియు కార్పొరేటర్లు గాంధీ నాయకత్వంలో అధికార పార్టీ కాంగ్రెస్లో చేరడం జరిగింది. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జిగా జగదీశ్వర్ గౌడ్, నియోజకవర్గ శాసన సభ్యునిగా అరికెపూడి గాంధీ ఎవరి కివారుకార్యక్రమాలు వారు నిర్వహించుకోవడం ప్రారంభించారు. దివంగత శాసనసభ్యులు జనార్దన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలమైన క్యాడర్ కలిగి ఉండటం తో వారు ఎటు పోవాలో తెలియని అయోమయ స్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రెండుగా చీలి ఎవరి కార్యక్రమాలు వాళ్ళ నిర్వహించుకుంటున్నారని పార్టీ పెద్దలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఒక వరలో రెండు కత్తులు ఈమడవనే సామెత షేర్ లింగంపల్లిలో నిరూపించబడింది. ప్రభుత్వ ప్రోత్సాహంతో మరియు ప్రజలిచ్చిన పదవితో అరికపూడి గాంధీ దూసుకుపోతున్నారని చెప్పక తప్పదు. కేవలం నియోజకవర్గ ఇన్చార్జి పదవితో జగదీశ్వర్ గౌడ్ఏదో మొక్కుబడిగా తన కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఇరువురి నాయకుల మధ్య సఖ్యత లేని కారణంగా రానున్న కార్పొరేషన్ ఎన్నికలపై దుష్ప్రభావం పడుతుందేమోనని అందరూ భావిస్తున్నారు. ఏది ఏమైనా బి ఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీ తన అనుచర గణంతో చక్రం తిప్పగలుగుతున్నారని చెప్పటం లో అతిశయోక్తి లేదు. పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చిందని సామెత గా బి ఆర్ఎస్ పార్టీ గాని, బిజెపి పార్టీ గానీ పుంజుకుంటే రానున్న రోజులలో ప్రమాదం తప్పదని అందరూ భావిస్తున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : నవంబర్ వుదయం ప్రతినిధి : ఇటీవల అనారోగ్య కారణంగా ఆకస్మిక మరణం చెందిన కొల్లూరి పోశయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్నివేళలా అండగా ఉంటానని పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి భరోసాని కల్పిస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా క్రియశిలా సభ్యత్వ ఇంచార్జ్ బొట్టు కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మల్గ అశోక్, మండల ప్రధాన కార్యదర్శి అలేటి నాగరాజు, మండల కోశాధికారి బాల్ద నరసింహులు, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, కాలనీవాసులు సురుపంగ శివలింగం, కొల్లూరి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



లక్షెట్టిపేట నవంబర్ 23:( వుదయం ప్రతినిధి ):- లక్షెట్టిపేట పట్టణంలో సత్యసాయి బాబా 99 వ జన్మదినం సందర్భంగా శనివారం రోజున సత్య సాయి సేవా సమితి ఆధ్వ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం గాంధీ చౌక్ లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు..

ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్థానిక వాసవి మాత ఆలయం లో భక్తి కార్యక్రమాలు , భజన , కీర్తనలు ,అల్పాహార కార్యక్రమం తో ముగించారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు...

## రేపు జిల్లాలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పర్యటన

ఖమ్మం నవంబర్ 23 (వుదయం ప్రతినిధి):ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. తొలుత ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ప్రజలను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటారు. తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న.. ఆర్యవైశ్య, కుమ్మర, బంజారాల మన సమారాధన వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం మధిరలో జరిగే రెడ్డివారి సంఘం వనభోజనాల కార్యక్రమానికి హాజరవుతారు. ఈ మేరకు ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం సాయంత్రం ఓ ప్రకటన వెలువడింది.

## మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి బీజేపీకే పట్టం కట్టిన మహారాష్ట్ర ప్రజలు.

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.**



నర్సంపేట ,నవంబర్23(వుదయం ప్రతినిధి): మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ మరోసారి గెలిచి అధికారంలోకి రావడంతో నర్సంపేట వరంగల్ రోడ్డు చౌరస్తాలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేలిచి, స్వీట్లు పంపిణీ చేసి బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ మోదీ దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రదేశాలకు దీటుగా మన భారతదేశంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. ఈ రోజున ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని, అలాగే ప్రపంచంలోనే గొప్ప నాయకుడు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ అని తెలియచేశారు. మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ గెలుపు మోడీ చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని తెలియజేశారు. అలాగే ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో అలాగే నర్సంపేట నియోజకవర్గంలో కూడా జరగబోయే అన్ని ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఓటు వేసి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం ఆంజనేయులు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బాణోత్ వీరన్న, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్,

ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శులు జల్లి మధు మరియు పాపయ్య, నూతనకంటి శ్రీనివాస్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు సూత్రపు సరిత, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మాజీ వార్డ్ మెంబర్ పొదిళ్ల రామచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, ఖానాపురం మండల నాయకులు రాదారపు అశోక్, జిల్లా యువ మోర్చా నాయకులు ఎర్ర రాజ, పల్లంకొండ శ్రీను మరియు అన్వేష్, మల్యాల సాంబమూర్తి, శివాంజన్ సింగ్, విజయ్ సింగ్, తౌటం నిశాంత్, బానోత్ రాజేందర్, తప్పెట్ల సతీష్, బట్టు మదన్, కందికొండ శ్రీను, సామల ప్రవీణ్, భక్తుల నాగరాజు, లవన్, విజయ్, రవీంద్ర చారి, రాజు, యువ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై హర్షం.

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా, నియోజకవర్గ బిజెపి అభ్యర్థి పుల్లారావు.**



ఖానాపురం నవంబర్ 23 వుదయం ప్రతినిధి.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నందుకు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు (ప్రతాప్) హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మహాయుతి కూటమికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశ విదేశాలలో భారతదేశ కీర్తి ప్రతిష్టలు అతి ఉన్నతమైన స్థానాల్లో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నటువంటి భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంను బలపరిచి ఆశీర్వదించి హక్కున్న చేర్చుకున్న మహారాష్ట్ర ప్రజలకు మరియు మహారాష్ట్ర బిజెపి నాయకులకు కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు



పెద్దపల్లి జిల్లా ,నవంబర్23(వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో 805/3 సర్వే నెంబర్ లో గల 4 ఎకరాల 20 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు శనివారం రోజున స్వాధీనం చేసుకున్నారు ఈ భూమిని కంజు కుమారస్వామి అక్రమంగా ఆక్రమించుకుని పట్టా చేసుకున్నాడు . ఈ విషయమై మాజీ సర్పంచ్ భర్త దాసరి రమేష్ ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తాసిల్దార్ వకీల్ రెవెన్యూ సిబ్బందితో కలిసి భూమిని పరిశీలించి రికార్డుల ఆధారాలతో సర్వే చేపట్టారు వారి పరిశీలనలో ప్రభుత్వ భూమి అని తేలింది కుమార స్వామి పై ఉన్న పట్టాను రద్దు చేసి భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీమ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలు.

**ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో 900 మందికి అన్న ప్రసాద పంపిణీ...**

**సాయి మందిరంలో అభిషేకాలు,ప్రత్యేక భజనలు,డోలారోహణం, ప్రత్యేక పూజలు.**



నాగర్ కర్నూల్ నవంబర్ 23(వుదయం ప్రతినిధి) భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 99వ జన్మదినోత్సవసందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీసత్యసాయి మందిరంలో బాబా వారి జన్మదిన దినోత్సవవేడుకలు కార్తిక శనివారంనాడు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సాయి మందిరంలో షిరిడి సాయినాథునికి సుప్రభాత సేవ,ప్రత్యేకంగా పంచామృత అభిషేకాలు ఆలయ ప్రధాన పూజారి వావిలాల రాజశేఖర్ శర్మ వేదమంత్రో చరణల మధ్య సామూహికంగా భక్తులచే నిర్వహించారు.సత్యసాయి భక్తులుతెల్లవారుజామున పట్టణంలోని పలువిధుల గుండా మహానగర సంకీర్తన భక్తిశ్రద్ధలతో ప్రత్యేక భజనలతో చేశారు.శ్రీసత్య సాయి నిత్య అన్న ప్రసాద ట్రస్ట్ ద్వారా జిల్లా ఆస్పత్రిలోని రోగివెంబడి వచ్చిన సహాయకులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి రెసిడెన్షియల్ వైద్యాధికారులు డాక్టర్ రవిశంకర్,డాక్టర్ హనుమంతరావు అన్న ప్రసాదాన్ని పంపిణీ ప్రారంభించారు.రోగివెంబడి వచ్చిన సహాయకులు,ఆసుపత్రి సిబ్బంది,పట్టణవాసులు 900 మంది పైగా అన్నప్రసాదాన్ని సామూహికంగా స్వీకరించారు. సాయంత్రం సాయి మందిరం లో ప్రత్యేక కార్యక్రమాలను సత్యసాయి సేవాసమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ ప్రారంభించారు.సామూహిక భజనలు చేశారు.వివిధ ప్రాంతాలనుండి వచ్చిన బాల వికాస్ బాల బాలికలచే నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.బాబ వేషధారణ కనుల పండుగగా నిలిచాయి.డోలారోహణం,కేక్ కటింగ్ ఉత్సాహంగా కేరింతల మధ్య చేశారు.నిత్య అన్నప్రసాద కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా సన్మానించి ప్రసాదం అందజేశారు.మహా మంగళహారతి ప్రసాద వితరణ చేశారు.ఈకార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,మహిళా కన్వీనర్ మిడిదొడ్డి సువర్ణ,సత్యసాయి భక్తులు,సత్యసాయి ఆధ్యాత్మిక, సేవ,యువజన,మహిళ,భజన మండలి కన్వీనర్లు,యువత, సభ్యులు,ట్రస్ట్ సభ్యులు,నిత్య అన్నప్రసాద కమిటీ సభ్యులు,బాల వికాస్ గురువులు,బాలబాలికలు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**మాజీ 6వ వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న సుబ్బారావు**



అనంతగిరి, వుదయం( నవంబర్ 23)చిలుకూరు మండల పరిధిలోని రామాపురం (కట్టకొమ్ముగూడెం) గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాయిలసింగవరం గ్రామ పంచాయితీ 6వ వార్డు మాజీ సభ్యురాలు కొల్లు స్వప్న సుబ్బారావులు ఒక ప్రకటనలో అన్నారు.శనివారం అనంతగిరి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహంపై దాడి అంటే తెలుగు వారి ఆత్మగౌరవంపై దాడి అన్నట్లే అని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ప్రతి ఒక్కరు రాజకీయాలు పార్టీలకు అతీతంగా ఖండించాలని వారు అన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

# ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు పట్టించుకోని మండల అధికారులు





మెదక్, ( 2024 నవంబర్ 23 వుదయం ప్రతినిధి : ఈనెల 23, 24 తేదీల్లో ఓటర్ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం రోజు రామాయంపేట పట్టణంలో 18 ఏళ్లు పైబడిన ఒక వ్యక్తిగా నమోదు చేసుకుందామని పోలింగ్ బూత్ కు వెళ్లగా 10 గంటల వరకు కూడా బూత్ లెవెల్ ఆఫీసర్ అందుబాటులో లేరు... అసలు పట్టణంలో ఒక్కచోట కూడా ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయలేదు. ఇదేమిటని స్థానిక ఎమ్మార్వోను వివరణ కోరగా చివరకు 11 గంటలకు నామమాత్రంగా రెండు ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేశారు. ఒక పోలింగ్ కేంద్రంలో కేవలం ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వదిలేసారు అక్కడ బూత్ లెవల్ ఆఫీసర్ అందుబాటులో లేదు. ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలను కూడా మండల అధికారులు పట్టించుకోవడం లేదు అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

కొండపాక ,నవంబర్23(వుదయం ప్రతినిధి): హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ లో లక్షలాదికమందితో నిర్వహించే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ గుడిమల్ల సత్తయ్య కోరారు .శనివారం రోజున కొండపాక మండల కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం భవనంలో గోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ పెంచాలన్నారు వర్గీకరణ ప్రక్రియను నిలిపివేసి సంక్షేమ ఫలాలు, దళిత బంధు లబ్ధిదారులను కులాల వారిగా



ఎంపిక చేయాలన్నారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో పెండింగ్ లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్, మేడిపల్లి భాగయ్య, ఆరుట్ల నర్సింలు, జంజరపు మల్లేష్, ఆరుట్ల చంద్రయ్య, ముచ్చాల రాజు, మేడిపల్లి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# లీడ్ లైఫ్ హ్యాపీలీ, మిషన్ కమ్యూనికేషన్ సంస్థల ద్వారా విద్యార్థులకు బుక్స్ పంపిణి



కొండపాక ,నవంబర్23(వుదయం ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో, చిన్న చిన్న పట్టణాలలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు జీవితంపై అవగాహనా, మంచి నడవడికతో జీవితం పై పట్టు ఎలా సాదించాలి అనే గొప్ప విషయాలను తెలిపేందుకు గాను' లైఫ్ కిల్స్ విథౌట్ స్కిల్స్ ' అనే పుస్తకాన్ని రచించడమే కాకుండా ఉచితంగా అందిస్తున్నారు కోణం శ్రీకాంత్.ఇందులో శ్రీకాంత్ తో పాటు చాలామంది భాగస్వాములై విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేయడానికి ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయం. శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ చేతుల మీదుగా కొండపాక మోడల్ స్కూల్లో విద్యార్థులుకు ఈ పుస్తకాల పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, మిషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్స్ పంజ రమేష్, పెద్దంకుల దేవేందర్ పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ విజయం



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)కేరళలో వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించడం పట్ల డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అన్నారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో అరెగ్రేంటం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. వయనాడ్లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని గెలుచుకున్నారని చెప్పారు . విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని

# విద్యార్థులకు ఆహారం విషయంలో శుచి, శుభ్రత పాటించే విధంగా జాగ్రత్తలు పాటించాలి

## – జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి




యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : నవంబర్ వుదయం ప్రతినిధి : రెసిడెన్షియల్ స్కూల్లో చదివే విద్యార్థులకు ఆహారం విషయంలో శుచి, శుభ్రత పాటించే విధంగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రోజు మోటకొండూర్ మండలంలోని బాలికల బి. సి రెసిడెన్షియల్ స్కూల్ నూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న పప్పు, బియ్యం, గుడ్లు, తదితర వాటిని తనిఖీ చేశారు. ఎక్కువ కాలం నిల్వ ఉంచిన, పురుగు పట్టిన, తేది అయిపోయినా సరుకులను ఉపయోగించ రాదని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. తాజా కూరగాయల్ని ఉపయోగించాలన్నారు. వంట పాత్రలను కూడా శుభ్రం చేసి వండాలన్నారు. వంట వండే ప్రదేశాన్ని, విద్యార్థులకు వడ్డించే ప్రదేశాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విరామం సమయంలో మొలకల తో తయారు చేసిన రాగి జావ ను అదనపు కలెక్టర్ రుచి చూడడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎదుర్కోవడానికి ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ జయలక్ష్మి, ప్రిన్సిపాల్ జ్యోతి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్వాతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ సురేష్ శెట్కార్ ను కలిసిన పిట్లం ఏఎంసి చైర్మన్



నిజాంసాగర్, అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తన నియామకానికి కృషి చేసినందుకు గాను ఎంపీపీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సీనియర్ అడ్వకేట్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు పునర్నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



లక్షెట్టిపేట, నవంబర్ 23:( వుదయం ప్రతినిధి):- పట్టణంలో కోర్టు స్థాపించి నూరేళ్లు అవుతున్న దృష్ట్యా కోర్టు పునర్నిర్మాణ పనులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. కోర్టు ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజలకు అందుతున్న సేవలు ఎంతో అమూల్యమైనవని న్యాయవాదులతో స్నేహపూర్వకంగా చర్చించారు. అదే విధంగా న్యాయవ్యవస్థ కట్టుబాట్ల గురించి యువ న్యాయవాదులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న కోర్టు విలువను పెంచాల్సిన గురుతర బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం కోర్టు పనులు జరుగుతున్న పరిసరాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంట జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్,ఏ జీ పీ వేల్పుల సత్యం,న్యాయవాదులు కోమిరెడ్డి సత్తన్న, సత్యనారాయణ, సురేందర్, రాజేశ్వర్, ఉమా రాణి, సజని, శివశంకర్, తాజోద్దీన్, గణేష్, ఆర్ అండ్ బీ డీ ఈ, ఏ ఈ, కోర్టు సిబ్బంది ఉన్నారు.

# ఫ్రెండ్లీ క్రికెట్ విజేతలు రన్నర్ విన్నర్ గా నిలిచిన జట్లకు బహుమతులను అందజేసిన రజాక్



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 23 (వుదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం సింగరేణి ఏరియా రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు సింగరేణి ఆల్ ప్ ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ నందు అన్ని ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గాడ్స్ పాల్గొన్నారు, సింగరేణి సౌజన్యంతో గ్రౌండ్ ఇతర సదుపాయాలను ఇవ్వడం జరిగింది. దీని ఆర్గనైజేషన్ రవిచంద్ర మరియు ఈశ్వర్ సింగరేణి యాజమాన్యానికి యూనియన్ ప్రతినిధులకు దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ లో విజేతలుగా శ్రీరాంపూర్ ఏరియా రన్నారుగా, కార్పొరేట్ ఏరియా విన్నారుగా నిలవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐటి యుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య ,ఐ ఎన్ టి యు సి

వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పాల్గొని క్రీడాకారులను ఆర్గనైజర్స్ ని అభినందిస్తూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా నిర్వహించాలని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిలవాలని, సింగరేణిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలపడం జరిగింది. రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపికలను రజాక్ ఇదే తలుగా నిలిచిన జట్టులకు రన్నర్ ,విన్నర్స్ సెక్యూరిటీ క్రీడాకారులకు కు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు మోహన్ రెడ్డి, రాంబాబు , సంపత్ కుమార్ , భాష,శాంతమూర్తి ,ఈశ్వర్, రవిచంద్ర, ఈశ్వర్, అర్జున్, అన్ని ఏరియాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో పాడి గేదె మృతి.



బయ్యారం(వుదయం ప్రతినిధి) నవంబర్ 23.బయ్యారం మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిదిలో రైతు యార్లగడ్డ శివరామకృష్ణ రోజు మాదిరిగానే శనివారం కూడా గేదెలు మేపటానికి తోలుకెళ్తుండగా మార్గ మధ్యలో వ్యవసాయ బావి మోటారు విద్యుత్ వైరు షాక్ తగిలి పాడిగెదె మృతి చెందినట్లు కొత్తపేట పశు వైద్యాధికారి భూక్యా లక్ష్మీ తెలిపారు.పాడి గేదే మృతితో రైతుకు లక్ష ఇరవై వేల రూపాయల నష్టం జరిగినట్టు తెలిపారు.పాడి గేదె మృతితో గేదెలే జీవనాధారంగా బతుకుతున్న రైతు కన్నీటి పర్యంతమైయ్యాడు.ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సిబ్బంది ప్రకాష్ రెడ్డి,జెవివో ,రామ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ క్రికెట్ విజేతలు రన్నర్ విన్నర్ గా నిలిచిన జట్లకు బహుమతులను అందజేసిన రజాక్



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 23 (వుదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం సింగరేణి ఏరియా రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు సింగరేణి ఆల్ ప్ ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ నందు అన్ని ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గాడ్స్ పాల్గొన్నారు, సింగరేణి సౌజన్యంతో గ్రౌండ్ ఇతర సదుపాయాలను ఇవ్వడం జరిగింది. దీని ఆర్గనైజేషన్ రవిచంద్ర మరియు ఈశ్వర్ సింగరేణి యాజమాన్యానికి యూనియన్ ప్రతినిధులకు దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ లో విజేతలుగా శ్రీరాంపూర్ ఏరియా రన్నారుగా, కార్పొరేట్ ఏరియా విన్నారుగా నిలవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐటి యుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య ,ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పాల్గొని క్రీడాకారులను ఆర్గనైజర్స్ ని అభినందిస్తూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా నిర్వహించాలని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిలవాలని, సింగరేణిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలపడం జరిగింది. రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపికలను రజాక్ ఇదే తలుగా నిలిచిన జట్టులకు రన్నర్ ,విన్నర్స్ సెక్యూరిటీ క్రీడాకారులకు కు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు మోహన్ రెడ్డి, రాంబాబు , సంపత్ కుమార్ , భాష,శాంతమూర్తి ,ఈశ్వర్, రవిచంద్ర, ఈశ్వర్, అర్జున్, అన్ని ఏరియాల క్రీడాకారులు పాల్గొన్నారు.


# డోర్నకల్ లో బిజెపి నాయకులు సంబరాలు..





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) మహారాష్ట్ర ఎన్నికలో బిజెపి పార్టీ అఖండ విజయం సాధించడంతో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో బిజెపి నాయకులు, లక్ష్మీనారాయణ, ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ.. దేశం మొత్తం నరేంద్ర మోడీ గాలి వీస్తుందని అన్నారు .. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని జోష్యం చెప్పారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహారాష్ట్రలో ప్రచారం చేసి అన్నిచోట్ల కాంగ్రెస్ కి డిపాజిట్ కూడా రాలేదని అన్నారు.. తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెక్కిన రేవంత్ రెడ్డిని త్వరలోనే గద్దె దించుతామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గణేష్, నాగేశ్వరరావు, రాంబాబు, హనుమంతు, రవీందర్, రెహమాన్ అహ్మద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర రాష్టాలు ఎస్సీ వర్గీకరణను ప్రయత్నాలు మానుకోవాలి



మెదక్, ( 2024 నవంబర్ 23 వుదయం ప్రతినిధి : రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. గత నెల 25న భద్రాచలంలో చేపట్టిన మహా పాదయాత్ర శనివారం రోజున సిద్దిపేట జిల్లా మీదుగా నిజాంపేట మండలానికి పాదయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పేరుతో ఎస్సీలైన మాల మాదిగలను విడదీసి రాజకీయంగా అనగదొక్కాలని కుట్రతొ ఎస్సీ వర్గీకరణ చేపట్టిందని, వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం పాదయాత్రను చేపట్టినట్లు గుర్తు చేశారు. డిసెంబర్ 1న హైదరాబాద్లో నిర్వహించే మాలల సభను మాల దళితులందరూ ఏకమై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల నాయకులు ర్యాకం శ్రీరాములు, బండారి చంద్రం, లక్ష్మణ్, బాబు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నోట్లో మంటలు లేపుతున్న నరేష్



మెదక్, ( 2024 నవంబర్ 23 వుదయం ప్రతినిధి : శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని ఎస్సై శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ శంకర్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

# బోనస్ తో రైతులలో ఆనందం...

**. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి క్వింటాకు 500 బోనస్ రావడంతో ప్రజా ప్రభుత్వాన్ని అభినందిస్తున్న రైతులు ...**

**. రైతుబంధు కంటే మూడంతలు బోనస్ నగదు ప్రజా ప్రభుత్వం పై ప్రశంసలు..**

**. సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర...**



ఎల్కతుర్తి నవంబర్ 24(వుదయం ప్రతి నిధి)ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాల్లో జమ కావడంతో ప్రజా ప్రభుత్వాన్ని అభినందిస్తున్న రైతులు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ మాట్లాడుతూ రైతులు పండించిన సన్న రకం వరి పంటకు గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారము రైతు పండించిన పంటకు మద్దతు ధరతో పాటు అదనంగా ప్రతి క్వింటాకు ఇస్తున్నటువంటి బోనస్ రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కాగా రైతులయొక్క సెల్ ఫోన్ లో టింగ్.. టింగ్.. అంటూ వస్తున్నటువంటి మెసేజ్ చూసుకుంటున్న రైతుల కళ్ళల్లో చూస్తున్న ఆనందం వెలకట్టలేని ఆనందమని అన్నారు రైతు బంధు కంటే మూడింతలు బోనస్ రూపంలో సహాయము అందడంతో ప్రజా ప్రభుత్వాన్ని లోకమంతా అభినందిస్తుందని అన్నారు ఇకనైనా ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు ప్రజా ప్రభుత్వం పై నిందలు మోపే బదులు రైతుల ఖాతాలో జమవుతున్న బోనస్ చూసి ఇకనైనా కళ్ళు తెరుచుకొని నిజాలు మాట్లాడాలని అన్నారు 9 సంవత్సరాలు పరిపాలన చేసిన బి ఆర్ఎస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయిన తరువాత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ వారి కుటుంబ సభ్యులు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకొని వందల ఎకరాలలో ఫామ్ హౌస్ లు కట్టుకొని ప్రజా ధనాన్ని వృధా చేశారని అన్నారు బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులు చెల్లించుకుంటూ రాష్ట్ర ఆదాయాన్ని పెంపొందించుకుంటూ ఇచ్చిన హామీలన్నిటిని ప్రజా ప్రభుత్వం నెరవేర్చబోతుందని తెలిపారు ఇకనైనా బిఆర్ఎస్ బిజెపి నాయకులు ప్రజాప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చెప్పకుండా ప్రజల అవసరాల కోసం అవసరమైనటువంటి మంచి పనులకై సలహాలు సూచన ఇచ్చినట్లయితే మరింతగా ప్రజలకు సేవలు అందించవచ్చు అని అన్నారు రైతులు నిరుద్యోగులు మహిళలు లోకమంతా ప్రజా ప్రభుత్వాన్ని అభినందిస్తుంటే ప్రతిపక్ష నాయకులు విమర్శించడం వారి విజ్ఞతకే అని తెలిపారు

# శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం



బెల్లంపల్లి, నవంబరు23 (వుదయం ప్రతినిధి) అక్రమంగా గుమిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆదేశాల మేరకు బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్లో బెల్లంపల్లి ఆర్ఐ అడ్మిన్ వామన మూర్తి ఆధ్వర్యంలో బెల్లంపల్లి, మంచిర్యాల, జైపూర్ సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి సీఐ లు, ఆర్ఐ వివరించారు.మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ఐ, సీఐలు అర్మడ్ సిబ్బంది డెమో ప్రదర్శన చేపించి తరువాత బెల్లంపల్లి , మంచిర్యాల, జైపూర్ సబ్ డివిజన్ సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్,ఆర్ఐ లు వామన మూర్తి మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ సబ్ డివిజన్ ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు ప్రవీణ్, సరిత, ఏ ఆర్, సివిల్ సిబ్బంది 200 మంది పాల్గొన్నారు.

# బిజెపి విజయోత్సవ సంబరాలు



పెద్దపల్లి జిల్లా ,నవంబర్23(వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మహారాష్ట్రలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో భానసంచ కాల్చి, సీట్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉన్నదని అభిప్రాయపడ్డారు. బిజెపి ప్రభంజనం దేశవ్యాప్తంగా కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిల్లలమరి రామన్న, గరిడేకిషన్, చల్లా చంద్రమౌళి, ఉప్పుల కుమార్, ఎనగందుల సంతోష్, దంతనపల్లి స్వామి, కోట గుణశ్యామ్, శివరామకృష్ణ, ఉమ్మడి వేణ, అనిల్, ముల్కొజ్ రమణచారి, గుట్ల శ్రీహరి, తాటిపాముల నాగరాజ్, మేకల కుమార్, మేడిపల్లి సదయ్య, శ్రీహరి, సాదుల చంద్రశేఖర్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కిచెన్, స్టోర్ట్ తనిఖీ, రిజిస్టర్ల నిర్వహణపై అసంతృప్తి, వంటగదితో పాటు, పాఠశాల పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇయర్ మొదటి, రెండవ సంవత్సరం తరగతులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్**





నల్లగొండ నవంబర్ 23(వుదయం ప్రతినిధి): రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు పూర్తి పరిశుభ్రంగా, నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపల్స్ పై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భోజనం, పాఠశాలల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్, కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్ రూమ్ తరగతి గదులను తనిఖీ చేశారు. వంటగదిలో వంట వారితో మాట్లాడుతూ ఎంత మంది వంట వాళ్ళు ఉన్నారని? కొత్త, పాత బియ్యం కలిపి పెడుతున్నారా......? విడివిడిగా పెడుతున్నారా అని ప్రశ్నించారు. అక్కడే కట్ చేసిన కూరగాయల చెత్త ఉండగా గమనించి దూరంగా ఎందుకు ఉంచలేదని ప్రశ్నించారు. అలాగే వంట గదిలో పొగ చూరడంపై శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అంతేకాక చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతే వంట వండాలని, కూరగాయలు కడిగిన తర్వాతే వండాలని, అలాగే బియ్యం సైతం బాగా శుభ్రం చేసి కడగాలని ఆదేశించారు. వంటవారు, టీచర్ల నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క విద్యార్థి అనారోగ్యానికి గురికావడానికి వీలులేదని, ఒకవేళ అలాంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రిన్సిపల్ గదిలో పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్ ,ఇండెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేకవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . హెల్త్ సూపర్వైజర్ వస్తున్నారా........? విధులకు సరిగా వస్తున్నారా అని అడిగారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలిస్తూ స్టాక్ ఎంత వస్తుంది అని అడిగారు. గుడ్లు ,చికెన్ పరిశీలిస్తూ, గత 15 రోజులుగా పాఠశాలకు గుడ్లు సరఫరా లేకపోవడంపై ఇండెంట్ ఎందుకు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడినుండి గుడ్ల సరఫరా కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి గుడ్లు ఎందుకు తీసుకు రాలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె ఇన్చార్జి ప్రిన్సిపల్ సరిత కేర్ టేకర్ కవితలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బియ్యం నిలువ ఉంచిన గదిని తనిఖీ చేసి బియ్యాన్ని వెరిఫై చేశారు. ఎంత బియ్యం వచ్చింది రిసీవ్ చేసుకున్నప్పుడు ఉన్న వివరాలన్నిటిని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థులతో ఆర్గానిక్ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ గురించి అడిగారు. వాటికి సంబంధించి బ్లాక్ బోర్డ్ పై వివరించారు .పీరియాడిక్ టేబుల్ చదివారా, కెమిస్ట్రీలో ఉన్న స్కోప్ భవిష్యత్తులో బాగా ఉంటుందని, కెమిస్ట్రీకి రకరకాల ఉపకార వేతనాలు లభిస్తాయని, కెమిస్ట్రీ చాలా ముఖ్యమని అన్నారు. అనంతరం ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపిసి తరగతి గదికి వెళ్లి కలెక్టర్, టీచర్, మంచి ఇంజనీర్, డాక్టర్ కావాలంటే ఏం చేయాలి....? ఎలా చదవాలి....? అని అడిగారు .చిత్తశుద్ధి, ఆశావాద దృక్పథం ఉంటే దేన్నైనా సాధించవచ్చని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. తహసీల్దార్ మహ్మద్ ఆన్వర్ తదితరులు ఉన్నారు.

# పొంగిలేటికి వ్యవసాయ రంగానికి చిహ్నమైన ఎద్దుల బండి అందజేత..

పినపాక నియోకవర్గం ,నవంబర్23(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో మణుగూరు రెడ్డి సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం నాయకులు శనివారం మణుగూరు మండలంలో రెడ్డి సంఘం భవన్ కు నిధులు మంజూరు చేయాలని, స్థలాన్ని కేటాయించాలని కోరారు. అనంతరం మర్యాద పూర్వకంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సన్మానించారు. వ్యవసాయ రంగానికి చిహ్నమైన ఎద్దుల బండి అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక మండల రెడ్డి సంఘం నాయకులు , ఉడుముల తిరుపతి రెడ్డి, సీరపు గణేష్ రెడ్డి, మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్మ వెంకటరెడ్డి, సానికొమ్మ వెంకటేశ్వర రెడ్డి బీసన్ల్ , గాయం ఆవినాష్ రెడ్డి, బంకు శ్రీనివాస రెడ్డి ,జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో కలిసి సేఫ్ ఇండియా ప్రోగ్రాం లో పాల్గొన్న సీఐ రమణామూర్తి.



నర్సంపేట ,నవంబర్23(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో నర్సంపేట సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి సేఫ్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల తో రోడ్ సేఫ్టీ మరియు హెల్మెట్ ధరించడం పై వాహనదారులకు అవగాహన ర్యాలీ చేపట్టినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ అనేది మీకే రక్షణ కాకుండా మీ కుటుంబానికి కూడా రక్షణగా ఉంటుందని ఇంటికి పెద్ద దిక్కు కు ఏమైనా జరిగితే ఆ కుటుంబ పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని టూవీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని ప్రజలకు ఇబ్బందికరంగా డ్రైవింగ్ చేయకుండా ట్రాఫిక్ రూల్స్ అనుసరించి నడుచుకోవాలని తెలిపారు మీరు డ్రైవింగ్ ప్రారంభించే ముందు మీ మీద ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకొని ప్రయాణాన్ని కొనసాగించుకోవాలని అన్నారు. సుఖ ప్రయాణం మీ కుటుంబానికి రక్షగా ఉంటుందని అతివేగం ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా సహించేది లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

**త్వరగా ధాన్యం కొనుగోలు జరుగుతాయి.**

**ఏవో భోగా శ్రీనివాస్.**



ఖానాపురం నవంబర్ 23 వుదయం ప్రతినిధి.ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యంను ప్రభుత్వ నియమ నిబంధనలు నాణ్యత ప్రమాణాలను పాటిస్తే అట్టి రైతుల వరి ధాన్యమును త్వరగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల వరి ధాన్యమును ప్రభుత్వ మద్దతు ధరతో బోనస్తో కలిపి కొనుగోలు ఇన్చార్జిలు కొనుగోలు చేస్తారని మండల వ్యవసాయశాఖ అధికారి భోగ శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ వరి ధాన్యంలో మట్టి పెల్లలు, రాళు ,చెత్త, చెదారం తాలు, పొల్లు, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం,పరిపక్వం కాని ముడుచుకుపోయిన ధాన్యం,

తేమ శాతం 17% కన్నా తక్కువ ఉండే విధంగా చూసుకుని, శుభ్రపరిచిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువస్తే అట్టి ధాన్యానికి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ జారీ చేస్తారనీ ఏవో మండల రైతులకు తెలిపారు.

# యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

**– ఆగని అక్రమ మట్టి రవాణా..! “మాములు” గానే తీసుకుంటున్న అధికారులు...**






మెదక్, ( 2024 నవంబర్ 23 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మట్టి మాఫియా ఆగడాలు మరింత మితిమీరిపోతున్నాయి. రైతుల పేరు చెప్పి అధికారులను మోసం చేస్తున్న మట్టి వ్యాపారులు. గత కొంత కాలంగా నిశ్శబ్దంగా ఉన్న మట్టి మాఫియా ఇటీవలి కాలంలో అక్రమ రవాణాకు తెర లేపుతు వివాదాలకు కారణమవుతున్నారు. కొందరు మట్టి వ్యాపారులు అధికారులను, రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుని తమకు ఎదురే లేదన్న ధోరణిలో తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇంతగా జరుగుతున్నప్పటికి మట్టి మాఫియాపై అధికారులు చర్యలు చేపట్టకుండా మాములుగానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు అడ్డుకోవడంతో పాటూ మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో నుంచి మట్టిని తోడేస్తున్నప్పటికి అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మట్టి రవాణా కు అనుమతులు లేక పోయిన మట్టి రవాణా కొనసాగడంపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గుట్టలు గుల్ల చేస్తూ మట్టి తవ్వకాలుపచ్చదనం పెంపొందించుకునేందుకు ప్రతి ఏటా హరితహారం పేరుతో గత ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసింది కొండలు గుట్టలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. కొంతమంది అక్రమార్కులు, అధికారుల తీరుతో గత ప్రభుత్వ లక్ష్యం మర్చిపోతున్నారు. అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా గుట్టలను గుల్ల చేస్తూ సాగుతున్న మట్టి తవ్వకాలతో సహజ వనరులు కరిగిపోతున్నాయి.

# అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్, నవంబర్ 23(వుదయం ప్రతినిధి) అంగన్వాడీల్లోని చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని నాయిడివాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛమైన త్రాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అంగన్వాడి పరిసరాలలో దోమలు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రపరచాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని తెలిపారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్య స్థితి లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువు ఇతర వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. తరగతి గదుల్లో సున్నాలు వేయించి అన్ని వివరాలు తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరిశీలనలో సిడిపిఓ నాగమణి, తాహసిల్దార్ రాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్






## గౌతమ్ అదానీ, సాగర్ లకు అమెరికా సమన్లు

న్యూయార్క్: లాభదాయకమైన సోలార్ పవర్ కాంట్రాక్టులను పొందేందుకు అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ వి%265 మిలియన్లు (రూ. 2,200 కోట్లు) లంచంగా చెల్లించారనే ఆరోపణలపై తమ వైఖరిని వివరించడానికి అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు,

ఛైర్మన్ గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్‌లకు సమన్లు అందాయి. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫార్మ్ నివాసానికి, అదే నగరంలోని అతని మేనల్లుడు సాగర్ బోడక్‌దేవ్ నివాసానికి 21 రోజుల్లోగా అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ( SEC )కి సమాధానం ఇవ్వాలని సమన్లు ??పంపించారు. "ఈ సమన్లు మీకు అందిన 21 రోజులలోపు (మీరు స్వీకరించిన రోజును లెక్కించకుండా) మీరు తప్పనిసరిగా ఫిర్యాది ( SEC )కి జతచేయబడిన ఫిర్యాదుకు సమాధానాన్ని అందించాలి లేదా ఫెడరల్ రూల్స్ ఆఫ్ సివిల్ యొక్క రూల్ 12 ప్రకారం మోషన్ చేయాలి విధానము" అని న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ద్వారా నవంబర్ 21న నోటీసు పంపించారు.

## బీఎస్ఎన్ఎల్ ప్రత్యేక ప్లాన్..

బీఎస్ఎన్ఎల్ ఇటీవల అనేక చౌక రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఇవి దేశవ్యాప్తంగా కోట్లాది మంది బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. గత కొన్ని నెలల్లో బీఎస్ఎన్ఎల్ కస్టమర్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీనికి ప్రధాన కారణం ఇతర టెలికం రీఛార్జ్ ప్లాన్ పెంచడమే. ఇప్పుడు కంపెనీకి 9 కోట్ల మందికి పైగా వినియోగదారులు ఉన్నారు. బీఎస్ఎన్ఎల్ విజయానికి కారణం దీర్ఘ కాల వ్యాలిడిటీతో సరసమైన ప్లాన్‌లు అందిస్తోంది. ఇందులో 130 రోజుల చెల్లుబాటుతో చాలా చౌకైన ప్లాన్ ఉంటుంది. ఈ ప్లాన్ జియో, ఎయిర్‌టెల్ ప్లాన్ల లాగానే అపరిమిత కాలింగ్, డేటా, ఉచిత మెసేజ్ వంటి ప్రయోజనాలను అందిస్తుంది. బీఎస్ఎన్ఎల్ ఈ ప్రత్యేక ప్లాన్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

బీఎస్ఎన్ఎల్ రూ. 699 ప్లాన్

బీఎస్ఎన్ఎల్ ఈ చౌకైన ప్లాన్ రూ. 699కి వస్తుంది. కాగా, ఇది 130 రోజుల చెల్లుబాటును అందిస్తుంది. ప్రతిరోజు రూ. 5




మాత్రమే ఖర్చు అవుతుంది. ఈ ప్లాన్ కింద.. వినియోగదారుడు దేశవ్యాప్తంగా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత ఉచిత కాలింగ్ సౌకర్యాన్ని పొందుతాడు. ఇక డేటా గురించి మాట్లాడితే.. ఈ ప్లాన్‌లో ప్రతి రోజు 0.5 GB హై-స్పీడ్ డేటా, మొత్తం 65 GB డేటా అందుబాటులో ఉంది. డేటా అయిపోయిన తర్వాత, 40 Kbps వేగంతో అపరిమిత ఇంటర్నెట్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్ ఉచిత SMS సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. అంటే మీరు ప్రతిరోజూ 100 ఉచిత SMS లను పంపవచ్చు.

## పెట్రోల్, డీజిల్ ధరలు..



చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రతిరోజు పెట్రోల్, డీజిల్ ధరలను విడుదల చేస్తాయి. ఈ నేపథ్యంలో ఈరోజు అనగా 23 నవంబర్ 2024 శనివారం నాడు పెట్రోల్, డీజిల్ తాజా ధరలను విడుదల చేశాయి. కొత్త అప్‌డేట్ ప్రకారం..నేటికీ వాటి ధరల్లో ఎలాంటి మార్పు అయితే లేదు. కాగా, అన్ని నగరాల్లో ధరలు స్థిరంగా ఉన్నాయి. ఒకవేళ మీ వాహనానికి ట్యాంక్ పెట్రోల్ కొట్టించుకోవాలంటే తాజా ధరలను తనిఖీ చేయడం మంచిది. ఇప్పుడు దేశ వ్యాప్తంగా, తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ తాజా ధరలను చూద్దాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో పెట్రోలు, డీజిల్ ధరలు..

ఢిల్లీ
లీటర్ పెట్రోల్ ధర రూ. 94.72
లీటర్ డీజిల్ ధర రూ. 87.62

ముంబై
లీటర్ పెట్రోల్ ధర రూ. 103.44
లీటర్ డీజిల్ ధర రూ. 89.97

కోల్‌కతా
లీటరు పెట్రోల్ ధర రూ. 104.95
లీటర్ డీజిల్ ధర రూ. 91.76

చెన్నై
లీటర్ పెట్రోల్ ధర రూ. 100.75
లీటర్ డీజిల్ ధర రూ. 92.34

తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు

హైదరాబాద్
లీటర్ పెట్రోల్ ధర రూ. 107.66
లీటర్ డీజిల్ ధర రూ. 95.82

విజయవాడ
లీటర్ పెట్రోల్ ధర రూ. 109.76
లీటర్ డీజిల్ ధర రూ. 97.51



## హైదరాబాద్ లో ఎంతంటే?

బంగారం ధరలు రోజురోజుకి పెరుగుతూనే ఉంటాయి. ఒకసారి ధరలు పెరుగుతే మరోసారి తగ్గుతాయి. ఈ క్రమంలో బంగారం కొనడానికి వెనకడుతారు. బంగారం ధరల్లో ప్రతిరోజు హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అని జనాలు ఎంతగానో ఎదురు చూస్తూ ఉంటారు. గోల్డ్ రేటు కాస్త తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల వైపు జనాలు ఎగబడుతూ ఉంటారు. బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తుంటే జనాలు ఓసారి ఉత్సాహం మరోసారి నిరాశకు గురవుతుంటారు. గత రెండు మూడు రోజులుగా బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. క్రమంగా పెరుగుతూ.. మరోసారి రూ. 80 వేల మార్కట్‌ను టచ్ చేసేందుకు పరుగులు పెడుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా శనివారం( 23 నవంబర్ 2024)నాడు దేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో, తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయో చూద్దాం.

తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు చూస్తే..

హైదరాబాద్
22 క్యారెట్ల బంగారం ధర రూ. 72,260
24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,830

విజయవాడ
22 క్యారెట్ల బంగారం ధర రూ. 72,260
24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,830

విశాఖపట్నం
22 క్యారెట్ల బంగారం ధర రూ. 72,260
24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,830

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు చూస్తే..

ఢిల్లీ
22 క్యారెట్ల బంగారం ధర రూ. 72,410
24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,890

ముంబయి
22 క్యారెట్ల బంగారం ధర రూ. 72,260
24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,830

బెంగళూరు
22 క్యారెట్ల బంగారం ధర రూ. 72,260
24 క్యారెట్ల బంగారం ధర రూ. 78,830

## భారత రాజ్యాంగంతో స్వేచ్ఛ వాయువులు పిల్చుకోవాలి



మెదక్, ( 2024 నవంబర్ 23 వుదయం ప్రతినిధి : భారత రాజ్యాంగంతో స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్న అణగారిన వర్గాలు సామాజిక, ఆర్థిక రాజకీయ సమస్త రంగాలలో దూసుకుపోయి సమానత్వం సామాజిక న్యాయంతో జీవిస్తున్నామని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ పేర్కొన్నారు. నిజాంపేట మండల కేంద్రములో శనివారం రోజున 75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవ ఉత్సవ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండాయి. దీంతో రాజ్యాంగా అందించిన స్వేచ్ఛ సమానత్వం సోదరభావంతో సమసమాజపు వైపు సాగిపోతున్న నేపథ్యంలో అణగారిన వర్గాల ఆత్మ గౌరవంతో జీవించడాన్ని సహించలేని మను అధర్మ వారసులు భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు. రాజ్యాంగం అందించిన సమాన హక్కులను కాలరాస్తూ తిరిగి బానిసత్వానికి నెట్టుతున్నారని విమర్శించారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ మెనార్టీ మహిళలు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లపై విషపు కక్కిన ఆధిపత్యం కులాల వారు ఈడబ్ల్యూ ఎస్ పేరుతో పది శాతం రిజర్వేషన్లు నిస్సిగ్గుగా పొందుతూ ఉద్యోగాలను అక్రమంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి ,మైనార్టీలు ఏకమై రాజ్యంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సంజీవ్, సాగర్, కొమ్మట బాబు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం..

- సిఐటియు పిలుపు



లక్షెట్టిపేట నవంబర్ 23 :( వుదయం ప్రతినిధి):-సీఐటీయు ఆధ్వర్యంలో శనివారం రోజున లక్షెట్టిపేట మండలంలోని క్లబ్ రోడ్ వద్ద నవంబర్ 26న జరిగే దేశ వ్యాప్త నిరసనల కరపత్రం విడుదల చేయడం జరిగింది...ఈ సందర్భంగా ఎస్. శోభ సీఐటీయు మండల కన్వీనర్ మాట్లాడుతూ. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది. కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుంది. మన జాతీయ సహజ వనరులు,సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకోగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు తెగ నమ్ముతుంది. సామాన్యులకు ఆర్థిక భారాలు, పెట్టుబడుదారులకు కార్పొరేట్లకు బడా వ్యాపారస్తులకు లాభాలు కట్టపెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. అనేక త్యాగాలు, రక్త తర్పణతో పోరాట సాధించుకున్న 29 కార్మిక చట్టాలను, 4 లేబర్ కోడ్ లుగా మార్చి సమ్మె హక్కులను కాలరాస్తూ, 12 గంటల పని విధానం అమలులోకి చేస్తుంది.. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెరిగి శ్రమ దోపిడీకి హద్దె లేకుండా చేసింది. కేంద్ర బిజెపి ప్రభుత్వ వినాశకర చర్యలను కార్మిక వర్గం,రైతంగం, వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యంగా ధీటుగా ఎదుర్కోవాలి. నవంబర్25 మండల కేంద్రాల్లో, 26 జిల్లా కేంద్రాల్లో నిరసనలకు జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ - సంయుక్త కిసాన్ మోర్చా (సీఐటీయు) పిలుపు నిచ్చింది. జిల్లాలోని ప్రజలు రైతులు కార్మికులు యువత విద్యార్థులు కూలీలు సామాజిక, ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలనికోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పోసవ్వ, లక్ష్మి, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా దాట్ల సుధాకర్ నియామకం.



ఎల్కతుర్తి ,నవంబర్23(వుదయం ప్రతినిధి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ మాదిగ ఎల్కతుర్తి గ్రామానికి చెందిన దాట్ల సుధాకర్ ను మండల కన్వీనర్ గా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దాట్ల సుధాకర్ మాట్లాడుతూ మండల కన్వీనర్ గా నా నియామకానికి సహకరించినటువంటి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలిమేర బాలస్వామిమాదిగ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సాతురి వెంకన్న మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు మండలంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఎటువంటి కార్యచరణ ఇచ్చిన ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక ఉద్యమాల్లో ప్రజల తరపున పోరాటాలు చేస్తాను అని తెలిపారు

# జాతీయం – అంతర్జాతీయం

## పార్లమెంట్ సమావేశాల్లో 16 బిల్లులు



న్యూఢిల్లీ: సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఐదు కొత్త బిల్లులతో సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు కేంద్రం వక్ఫ్ బిల్లుతో సహా 16 బిల్లులకు జాబితాను సిద్ధం చేసింది. ఈ సమావేశాల్లో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) తన నివేదికను సమర్పించిన తరువాత, ఉభయ సభల పరిశీలన, ఆమోదం కోసం వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లుకూ జాబితా చేసింది. ఐదు కొత్త బిల్లులతో పాటు సహకార యూనివర్సిటీ ఏర్పాటుకూ బిల్లును ప్రవేశపెట్టనుంది. అయితే గత వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన తరువాత జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపిన వక్ఫ్(సవరణ) బిల్లుపైనే అందరి దృష్టి ఉండనుంది. శీతాకాల సమావేశాల మొదటి వారం చివరి రోజున ప్యానెల్ తన నివేదికను సమర్పించడం తప్పనిసరి. వక్ఫ్ బిల్లును పరిశీలిస్తున్న జేపీసీ పదవీకాలాన్ని పొడిగించాలని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే కోరడంతో ప్రస్తుత సెషన్‌లో గందరగోళం నెలకొనే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ బిల్లులో ప్రతిపాదించిన అనేక సవరణలను ప్రతిపక్షాలు, ముస్లిం సంస్థలు వ్యతిరేకించాయి. ఈ శీతాకాల సమావేశాల్లో 'ఒకే దేశం–ఒకే ఎన్నికలు' బిల్లును ప్రవేశపెడతారని ఊహాగానాలు ఎక్కువగా వినిపించినా ఆ జాబితాలో చోటు దక్కలేదు. 11 పెండింగ్ బిల్లులతో సహా మొత్తం 16 బిల్లులు ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభ సెక్రటేరియట్‌లకు సమర్పించిన జాబితాలో భాగంగా ఉన్నాయి. మొత్తం మూడు బిల్లులు రాజ్యసభలోనూ, ఎనిమిది బిల్లులు లోక్‌సభలో పెండింగ్ ఉన్నాయి. వీటితో పాటు ఐదు కొత్త బిల్లులు జాబితా చేశారు.

## బీరుట్, గాజాల్లో కొనసాగుతున్న దాడులు



గాజా : లెబనాన్, గాజాలపై ఇజ్రాయిల్ దాడులు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతునే వున్నాయి. తాజాగా దక్షిణ లెబనాన్‌లోని జెజిన్ జిల్లాలో ఖాత్రానిలో జరిగిన దాడుల్లో ఐదుగురు పారా మెడికల్ సిబ్బంది మరణించారు. మరోవైపు ఆర్మీ దిగ్బంధంలో వున్న ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రిపై మరోసారి దాడి జరిగింది. ఇంధన కొరత చాలా తీవ్రంగా వుందని, గాజాలోకి ఇంధనం రానివ్వకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటోందని గాజా ఆరోగ్య శాఖ అధికారులు విమర్శిస్తున్నారు. ఇంధన నిల్వలు సరిపడా లేకపోవడంతో రాబోయే 48గంటల్లో గాజాలోని అన్ని ఆస్పత్రులు సేవలను నిలిపివేయడమో లేదా తగ్గించడమో చేయాల్సి వుంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుపై ఐసిసి అరెస్టు వారంటు జారీ చేయడాన్ని పాలస్తీనా స్వాగతించింది. ఈ చర్య వల్ల అంతర్జాతీయ చట్టం పట్ల ఆశాభావం పునరుద్ధరింబడుతుందని వ్యాఖ్యానించింది. సెంట్రల్, ఉత్తర గాజాల్లో బాంబుల మోత వినిపిస్తూనే వుంది. గాజా నగరమైన రఫాకు సమీపంలో ఐదుగురు మరణించారు. గాజాకు పశ్చిమంగా అల్ షిఫా వీధిలో వరుసగా చోటు చేసుకున్న బాంబు దాడుల్లో ముగ్గురు మరణించారు. ఖాన్ యూనిస్‌కు సమీపంలోని ఖుజా పట్టణంలో యుద్ధ విమానాలు జరిపిన దాడిలో ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు గాజా దాడుల్లో 44,056మంది మరణించగా, 1,04,286మంది గాయపడ్డారు. లెబనాన్‌లో 3,583మంది మరణించగా, 15,244మంది గాయపడ్డారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో సహాయక సిబ్బంది మరణించారని మానవతా సహాయ కార్యకలాపాల కార్యాలయం (ఒసిహెచ్ఎ) తెలిపింది. గాజాలోనే ఈ మృతుల సంఖ్య అధికంగా వుందని కూడా పేర్కొంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 281మంది మరణించారని ఎయిడ్ వర్కర్ సెక్యూరిటీ డేటాబేస్ (ఎడబ్ల్యుఎస్‌డి) తెలిపింది. గత 27ఏళ్ళ కాలంలో ఇంతమంది చనిపోవడం ఇదేనని పేర్కొంది. మొత్తంగా గాజాలో ఇప్పటివరు 320మంది మానవతా సిబ్బంది మరణించారు. వీరిలో చాలామంది విధి నిర్వహణలో వుండగానే చనిపోయారు. గాజా, సూడాన్, లెబనాన్, ఉక్రెయిన్ వంటి ప్రాంతాల్లో వీరు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వరిస్తున్నారని ఒసిహెచ్ఎ ప్రతినిధి జేన్స్ లార్కె తెలిపారు.

## గౌతమ్ అదానీని వెంటనే అరెస్టు చేయాలి



బెంగళూరు : కోటీశ్వరుడైన పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీని ఒక ముడుపుల కేసులో యుఎస్‌లో నిర్ధారిత దోషిగా పేర్కొన్న దృష్టా ఆయనపై వెంటనే చర్య తీసుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అదానీని ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన ప్రభుత్వం కాపాడుతున్నట్లు ఖర్గే ఆరోపిస్తూ, కాంగ్రెస్ రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతుందని, ఆయనపై గల ఆరోపణలపై దర్యాప్తు కోరుతుందని తెలియజేశారు. ఖర్గే బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, 'మేము పార్లమెంట్‌లో ఈ అంశం లేవనెత్తుతాం, దర్యాప్తు కోరుతాం. ఆయన (అదానీ) భారత్‌లో ఉన్నందున ఆయనపై చర్య తీసుకోవాలి, ఆయనను అరెస్టు చేయాలి. ప్రభుత్వానికి సర్వం తెలుసు, అందుకే వార అవినీతి కేసుల్లో ఆయనపై సత్వరం చర్య తీసుకోవాలి' అని అన్నారు. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం సానుకూల షరతులకు మారుగా భారతీయ అధికారులకు 265 మిలియన్ యుఎస్ డాలర్లు (దాదాపు రూ. 2200 కోట్లు) లంచం చెల్లించేందుకు ఒక విస్తృత పథకంలో అదానీకి పాత్ర ఉందని యుఎస్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అయితే, అదానీ గ్రూప్ ఆ ఆరోపణలు అన్నిటినీ ఖండించడవే కాకుండా వాటిని 'నిరాధారమైనవి'గా అభివర్ణించింది. కాంగ్రెస్ ఐదు, ఆరు సంవత్సరాలుగా ఈ అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నదని ఖర్గే చెబుతూ, 'వారికి (అదానీ, సంస్థకు) అవినీతి కేసుల్లో ప్రమేయం ఉన్నది. కానీ ఆయన గురించి మోడీ కనీసం ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు' అని అన్నారు. 'హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వద్ద ఇడి, సిబిఐ ఉన్నాయి. అన్ని సంస్థలు ఉన్నప్పటికీ ఎందుకు దర్యాప్తు జరిపించడం లేదు? క్రితం సారి మేము హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు అది బూటకం అంటూ కొట్టివేశారు' అని ఖర్గే పేర్కొన్నారు. అదానీ గురించి కాంగ్రెస్ మాట్లాడుతూనే ఉంటుందని పార్టీ అధినేత చెప్పారు. 'అయితే, విదేశాల నుంచి కూడా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి, వారు (యుఎస్) ఆ విషయం స్పష్టంగా చెబుతున్నారు.

## వాతావరణ నిధికి ఏడాదికి 250 బిలియన్ల డాలర్లు




బాకూ : సంపన్న దేశాలు అందించాల్సిన వాతావరణ నిధి ప్యాకేజీ 2035 నాటికి ఏడాదికి 250 బిలియన్ల డాలర్లు చొప్పున వుండాలని కొత్త ముసాయిదా పేర్కొంటోంది. కాప్ 20 అధ్యక్ష వర్గం శుక్రవారం నాడు ఈ ముసాయిదాను విడుదల చేసింది. ప్రభుత్వ, ప్రైవేట వనరుల నుండి సేకరించే నిధులతో సహా 2035 కల్లా ఏటా 1.3లక్షల కోట్ల డాలర్ల మేరకు నిధులను సమీకరించడానికి విస్తృత లక్ష్యాన్ని కూడా ఈ ముసాయిదా నిర్దేశించింది. కొత్త ముసాయిదా ఒప్పందం చాలా వ్యయభరితంగా వుందని యురోపియన్ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. నిధులు అందించే దేశాల సంఖ్యను పెంచడానికి తగిన రీతిలో కృషి చేయలేదని పేర్కొన్నారు. "ఈ సంఖ్యతో ఎవరూ సంతృప్తిగా లేరు. ఎందుకంటే ఇది చాలా అధికంగా వుంది. పైగా నిధులు అందించే దేశాల సంఖ్య పెంచేందుకు చర్యలు కూడా లేవు.'' అని ఆ ప్రతినిధి వ్యాఖ్యానించారు. గ్లోబల్ వార్మింగ్ వల్ల తలెత్తుతున్న దుష్ప్రభావాలను ఎదుర్కొనడానికి, కాలుష్య ఉద్గారాలను తగ్గించడానికి నిరుపేద దేశాలకు సహాయపడేలా నిధుల సమీకరణ ప్రణాళికపై అంగీకారం కుదుర్చుకోవాలన్నది కాప్ 20 సదస్సు ప్రధాన లక్ష్యంగా వుంది. ఇందుకోసం ప్రపంచ నేతలు కాస్పియన్ సముద్ర నగరమైన బాకూలో సమావేశమై తీవ్ర స్థాయిలో చర్చలు జరిపారు. శుక్రవారంతో ఈ సదస్సు ముగియాల్సి వుంది.

అయితే, తుది ఒప్పందంపై తర్జన భర్జనలు కొనసాగేట్లయితే మరికొంత సమయం పొడిగించబడవచ్చునని భావిస్తున్నారు.

## ఎమర్జెన్సీలో పార్లమెంట్ చేసిందంతా చెల్లదని అనలేం:



న్యూఢిల్లీ : రాజ్యాంగం పీఠికకు 'సోషలిస్ట్', 'సెక్యులర్', 'ఇంటెగ్రిటీ' (సమగ్రత) పదాలను చేరుస్తూ రాజ్యాంగానికి 1976లో చేసిన సవరణపై న్యాయ సమీక్షలు జరిగాయని, ఆత్యయిక స్థితి కాలంలో పార్లమెంట్ చేసినదంతా చెల్లదని అనజాలమని సుప్రీం కోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. రాజ్యాంగం పీఠికకు 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాల చేర్పును సవాల్ చేస్తూ రాజ్యసభ మాజీ ఎంపి సుబ్రహ్మణ్య స్వామి, న్యాయవాది విష్ణు శంకర్ జైన్, తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై తమ తీర్పును ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం రిజర్వ్ చేసింది. అయితే, 'సదరు సవరణ (42వ సవరణ)ను ఈ కోర్టు పలు న్యాయ సమీక్షలకు లోను చేసింది. పార్లమెంట్ జోక్యం చేసుకున్నది. ఆ సమయం (ఎమర్జెన్సీ)లో పార్లమెంట్ చేసినదంతాచెల్లదని అనజాలం' అని సిజెఐ తెలిపారు. 1976లో ఇందిరా గాంధీ ప్రభుత్వం ప్రతిపాదించిన 42వ రాజ్యాంగ సవరణ కింద రాజ్యాంగం పీఠికలోకి 'సోషలిస్ట్', 'సెక్యులర్', సమగ్రత పదాలను చేర్చారు. ఆ సవరణ పీఠికలోని భారత్ వివరణను 'సర్వసత్తాక, ప్రజాస్వామ్య రిపబ్లిక్' నుంచి 'సర్వసత్తాక, సోషలిస్ట్, సెక్యులర్, ప్రజాస్వామ్య రిపబ్లిక్'గా మార్చింది. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 31 వరకు దేశంలో ఎమర్జన్సీ విధించారు. ఈ అంశంపై తమ తీర్పును ఈ నెల 25న వెలువరిస్తామని బెంచ్ ప్రకటించింది. పిటిషనర్ కోరినట్లుగా ఈ విషయాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించేందుకు బెంచ్ విచారణ సమయంలో నిరాకరించింద. భారతీయ దృక్పథంలో 'సోషలిస్ట్'ను 'సంక్షేమ రాజ్యం'గా అర్థం చేసుకోవాలని బెంచ్ సూచించింది. సర్వోన్నత న్యాయస్థానం మాజీ న్యాయమూర్తులు విఆర్ కృష్ణయ్యర్, ఒ చిన్నప్ప రెడ్డి ప్రతిపాదించినట్లుగా 'సోషలిస్ట్' పదం అన్వయం పట్ల మెజారిటీ సభ్యులు సందేహం వ్యక్తం చేసినట్లు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం ఇటీవలి తీర్పులో పేర్కొన్నదని న్యాయవాది జైన్ తెలిపారు. 'భారత్‌లో మనం అర్థం చేసుకునే సోషలిజం ఇతర దేశాలకు చాలా భిన్నమైనది. మన దృష్టిలో ప్రధానంగా సోషలిజం అంటే సంక్షేమ రాజ్యం. అంతే. అది ప్రైవేట్ రంగాన్ని ఎన్నడూ నిరోధించలేదు. ప్రైవేట్ రంగం పరిఢవిల్లుతోంది. మనం అంతా దాని నుంచి లబ్ధి పొందాం' అని అప్పట్లో బెంచ్ చెప్పింది. సోషలిజం పదాన్ని ప్రపంచవ్యాప్తంగా భిన్న సందర్భాల్లో వాడుతుంటారని, భారత్‌లో దాని అర్థం సంక్షేమ రాజ్యం, ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలన్నది, సమాన అవకాశాలు కల్పించాలన్నది అని జస్టిస్ ఖన్నా అన్నారు. 1994 ఎస్‌ఆర్ బొమ్మై కేసులో రాజ్యాంగం మౌలిక వ్యవస్థలో అంతర్భాగంగా 'సెక్యులరిజాన్ని' సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్నదని జస్టిస్ ఖన్నా తెలిపారు.

## కిమ్‌కు పుతిన్ మరిన్ని బహుమతులు..



రష్యా–ఉత్తర కొరియా దేశాల మధ్య బంధం మరింత బలపడుతోంది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాకు ఉత్తర కొరియా అధినేత కిమ్ పెద్ద ఎత్తున ఆయుధ సహకారం అందిస్తున్న విషయం తెలిసిందే. మరో లక్ష బలగాలను క్రెమ్లిన్‌కు పంపేందుకు కిమ్ అంగీకారం తెలిపారని తెలిసింది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌తో యుద్ధంలో తమకు అన్ని విధాలుగా సాయం అందిస్తున్న కిమ్‌కు పుతిన్ బహుమతులు పంపుతున్నారు. ఇప్పటికే అరుదైన జాతి గుర్రాలు, శునకాలు, మేకల్ని పంపిన పుతిన్.. తాజాగా మరికొన్నింటిని గిఫ్ట్‌గా పంపారు. ఏకంగా 70కిపైగా జంతువులను బహుమతిగా పంపినట్లు తెలిసింది. ఇందులో ఒక ఆఫ్రికన్ సింహం, రెండు ఎలుగుబంట్లు, రెండు జడల బర్రెలు, ఐదు తెల్ల కోకాటూలు, 25 రకాల నెమల్లు, 40 మాండరిన్ బాతులు ఉన్నాయి. వీటన్నింటినీ ప్యాంగ్యాంగ్ సెంట్రల్ జూకు తరలించినట్లు తెలిసింది.

## టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్ నోటిఫై

న్యూఢిల్లీ : టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్‌ను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. భారతీయ కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ సంస్థలు, సేవలకు రక్షణగానూ, భద్రతాపరమైన సంఘటనలను నివేదించడానికి, బహిర్గతం చేయడానికి సంస్థలకు ఖచ్చితమైన సమయ వ్యవధితోపాటు మరిన్ని అంశాలతో ఈ రూల్స్‌ను తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ రూల్స్ భద్రతా చర్యలతోపాటు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలు, చర్యలు, శిక్షణ, నెట్‌వర్క్ టెస్టింగ్, రిస్క్ అసెస్‌మెంట్ వంటి అంశాలతో పొందుపర్చి ఉన్నాయని కేంద్రం తెలిపింది. టెలికాం సంస్థలు కూడా ఈ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఈ నిబంధనల ప్రకారం టెలికాం సంస్థల నుంచి ట్రాఫిక్ డేటా, ఇతర డేటా (మెసేజ్‌ల సారాంశం కాకుండా)లను కోరే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదా దాని అధికారిక సంస్థలకు ఉంటుంది. ఇచ్చిన సమాచారాన్ని టెలికాం సంస్థలు గోప్యంగా ఉంచుతాయి. ఈ నిబంధనల ప్రకారం టెలికాం సంస్థలు ఒక చీఫ్ టెలికమ్యూనికేషన్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాల్సి ఉంటుంది. భద్రతాపరమైన సంఘటనలపై ఆరు గంటల్లోపు కేంద్రానికి ప్రాథమిక సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది.

ఈ తరువాత 24 గంటల్లో ఈ సంఘటనతో ప్రభావితమైన వినియోగదారుల సంఖ్య, భౌగోళిక ప్రాంతం, ఈ సంఘటనను ఎదుర్కోవడానికి తీసుకున్న చర్యలు వంటి అంశాలతో నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. టెలికాం సంస్థలు ఏదైనా విదేశాల్లో తయారైన యంత్రాలు, సామాగ్రిని వినియోగిస్తున్నట్లయితే దానికి అంతర్జాతీయ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ (ఐఎంఇఐ) సంఖ్యను తీసుకోవాల్సి ఉంటుంది.

## మోడీ, జై శంకర్, దోవల్‌లకు నిజ్జార్ హత్యతో సంబంధం ఉందనలేదు

గతేడాది జూన్‌లో చోటుచేసుకున్న ఖలిస్తానీ అనుకూల కార్యకర్త హర్‌దీప్ సింగ్ నిజ్జార్ హత్యతో ప్రధాని మోడీ, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లకు సంబంధాలున్నాయని తాము అనలేదని కెనడా ప్రభుత్వం పేర్కొంది. ఒట్టావాలో జాతీయ భద్రతా అధికారి వెల్లడించిన వివరాల ఆధారంగా.. మోడీ, జై శంకర్, దోవల్‌ల మద్దతుతో హోం మంత్రి అమిత్ షా, నిజ్జార్ హత్యకు పచ్చ జెండా వూపారని అక్కడి మీడియాలో వార్తా కథనం రావడంతో శుక్రవారం కెనడా వివరణ ఇచ్చింది. ఈ మేరకు కెనడా ప్రధానికి జాతీయ భద్రతా, ఇంటెలిజెన్స్ సలహాదారు, ప్రైవేట్ కౌన్సిల్ డిప్యూటీ క్లర్క్ నాథలి జి.డ్రౌయిన్ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. భారత ప్రభుత్వ ఏజెంట్లు కెనడాలో తీవ్రమైన నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు (ఆర్‌సిఎంపి), అధికారులు ప్రకటనలు చేశారని వివరించారు. కెనడా ప్రభుత్వం ఇటువంటి వ్యాఖ్యలు చేయలేదని, వాటికి సంబంధించిన సాక్ష్యాధారాల గురించి కూడా తెలియదని తెలిపారు. కెనడా మీడియాలో వచ్చిన వార్తా కథనంపై భారత్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కేవలం దుష్ప్రచారమని పేర్కొంది.

## మూడవ ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టాం



కీవ్ : మూడవ ప్రపంచ యుద్ధం ఇప్పటికే ప్రారంభమైందని ఉక్రెయిన్ మిలటరీ మాజీ చీఫ్ వలేరీ జులుజ్నీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రస్తుతం ఆయన బ్రిటన్ రాయబారిగా వ్యవహరిస్తున్నారు. ప్రపంచం వాస్తవానికి మూడవ ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టిందని ప్రకటించారు. ఉక్రెయిన్‌స్కా ప్రవ్దా పేరుతో నిర్వహిస్తున్న రెండవ యుపి 100 అవార్డ్ వేడుకలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ విజయానికి తోడ్పడిన వ్యక్తులను గౌరవించేందుకు 2023లో ఈ అవార్డును ఏర్పాటు చేశారు. రష్యా ఉత్తర కొరియా దళాలను, ఇరాన్ ఆయుధాల వినియోగాన్ని జులుజ్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. ఉక్రెయిన్ యుద్ధం దాని ప్రాంతీయ సరిహద్దులను దాటినట్లు వివరించిందని అన్నారు. 2024లో మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమౌతుందన్న పొలిటికో కథనాన్ని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. ఉక్రెయిన్‌కు ఇప్పటికే చాలా మంది శత్రువులు ఉన్నారని స్పష్టమైంది. అత్యాధునిక సాంకేతికతో ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడుతోంది. కానీ ఒంటరిగా ఈ యుద్ధంలో విజయం సాధించగలదా అనే అంశంపై స్పష్టత లేదని అన్నారు.

## అదానీ సంక్షోభాన్ని అధిగమిస్తాం !

వాషింగ్టన్ : భారత్, అమెరికా మధ్య సంబంధాలు బలమైన పునాదులపై నిర్మించబడ్డాయని వ్యాఖ్యానిస్తూ, గౌతమ్ అదానీ ముడుపుల వ్యవహారాన్ని అధిగమిస్తామని వైట్‌హౌస్ పేర్కొంది. అదానీపై అమెరికా కోర్టులో నమోదైన అభియోగ పత్రంపై స్పందించాల్సిందిగా కోరగా, వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరినె జేన్ పియర్రె గురువారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణల గురించి ప్రభుత్వానికి తెలుసా అని ప్రశ్నించగా, తెలుసునని చెప్పారు. ఈ విషయంలో తాను చెప్పగలిగేది ఒక్కటేనన్నారు. భారత్, అమెరికాల మధ్య ధృఢమైన బంధం వుందని అన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య నెలకొన్న సంబంధాలు, పలు అంతర్జాతీయ అంశాలపై సహకారం పునాదిగా ఈ బంధం ఏర్పడిందన్నారు. ఈ సంక్షోభం నుండి గట్టెక్కగలమని తాము విశ్వసిస్తున్నట్లు పియర్రె చెప్పారు

# చక్కని ఆరోగ్యం



### ఏదో షో కోసం పెంచే మొక్క అనుకునేరు..

## అయ్యబాబోయ్ ఎన్నో హెల్త్ బెనిఫిట్స్

రణపాల మొక్క శాస్త్రీయ నామం బ్రయోఫిలం పినటం. అందం కోసం ఆరుబయట పెంచే ఈ మొక్కలో ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి ఈ మొక్కలో అనేక యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ లక్షణాలు మెండుగా ఉన్నాయి.రణపాల శాస్త్రీయ మొక్క ఆకులు కాస్త మందంగా ఉంటాయి. తింటే వగరు, పులుపుగా అనిపిస్తాయి. ఈ మొక్క ఆకు ద్వారానే ప్రత్యుత్పత్తిని కొనసాగిస్తుంది. అంటే ఈ మొక్క ఆకులను నాటితే చాలు మొక్క మొలుస్తుంది. దీంతో ఇంటి ఆవరణలో సులభంగా పెంచుకోవచ్చు. ఈ మొక్క ఆకుల వల్ల బెనిఫిట్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

రణపాయ ఆకులు కిడ్నీల సమస్యలు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకులను రోజూ ఉదయం, సాయంత్రం రెండు చొప్పున తినాలి. లేదా ఉదయం ఆకుల కషాయాన్ని 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. దీంతో కిడ్నీలు, బ్లాడర్‌లో ఉండే స్టోన్లు కరిగిపోతాయి. రణపాల ఆకులను తింటే రక్తంలోని క్రియాటిన్ లెవల్స్ తగ్గుతాయి. ఇది డయాలసిస్ రోగులకు మేలు చేస్తుంది. మూత్రపిండాల పనితీరు మెరుగు పడుతుంది. రోజూ ఉదయం, సాయంత్రం ఈ ఆకులను 2 చొప్పున తింటుంటే డయాబెటిస్ తగ్గుతుంది. షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి.రణపాల ఆకులను తినడం ద్వారా జీర్ణాశయంలోని అల్సర్లు తగ్గుతాయి. అజీర్ణం, మలబద్ధకం సమస్యలను తగ్గించుకోవచ్చు. జలుబు, దగ్గు, విరేచనాలను నయం చేసే గుణాలు ఈ ఆకుల్లో ఉంటాయి. ఈ ఆకుల్లో యాంటీ పైరెటిక్ లక్షణాలు ఉంటాయి. అందువల్ల మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వచ్చిన వారు తీసుకుంటే హితకరంగా ఉంటుంది. రణపాల ఆకులను తినడం వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మూత్రంలో రక్తం, చీము వంటి సమస్యలు తగ్గుతాయి. ఈ ఆకులను తింటే జుట్టు రాలడం తగ్గుతుందది. తెల్ల వెంట్రుకలు రావడం ఆగుతుంది.

## ఈ వంటకం తినలేం..

## ప్లేట్‌లో వేసినా కంటికి కూడా కనిపించదు!



పాస్తా మాదిరి కనిపిస్తున్న ఈ వంటకం చూస్తుంటే నోరూరుతుంది కదూ.. కానీ దీనిని ప్లేట్లో వేస్తే మన కళ్లకు కనిపించదు. సరే స్పూన్తో తీసుకుని తిందామన్నా సాధ్యం కాదు. కానీ వందమంది డాక్టర్లు చేయలేని పని ఇదొక్కటి చేయకలదు. ఇదేదో పొడుపుకథ అనుకునేరు.. కానేకాదు..స్పఘెట్టి.. ఈ పేరు చాలా మందికి తెలియదు. నిజానికి ఇదొక ఇటాలియన్ వంటకం. నూడిల్స్ మాదిరి పొడవాటి పాస్తా వంటకం ఇది. ఫోర్క్ స్పూన్లతో దీనిని తింటారు. అయితే తాజాగా కొందరు సైంటిస్టులు నానో స్పఘెట్టిని తయారు చేశారు. అయితే ఇది తినడానికి చేసిన నూడిల్స్ వంటకం కాదు. అసలు ఇది కంటికి కూడా కనిపించదు. చాలా సూక్ష్మంగా ఉంటుంది. దీనిని చూడాలంటే స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్‌ను వినియోగించాల్సిందే.అత్యంత సన్నగా ఉన్న ఈ స్పఘెట్టిని లండన్‌లోని సైంటిస్టులు తయారు చేశారు. కానీ ఇది ఆహారం కాదు. ఇది నానో ఫైబర్. మనిషి కన్ను చూడలేనంత సూక్ష్మమైన ఈ నానో స్పఘెట్టి కేవలం 372 నానోమీటర్‌ల పొడవు ఉంటుంది. ఇది మనిషి తల వెంట్రుక జుట్టు కంటే దాదాపు 200 రెట్లు సన్నగా ఉంటుంది. దీని సాయంతో గాయాలు నయం చేయడానికి, ఎముకల పునరుత్పత్తితో సహా ఆరోగ్య సంరక్షణలో పురోగతికి ఉపయోగపడుతుందని సైంటిస్టులు అంటున్నారు. ఈ స్పఘెట్టి అనేది.. నానోఫైబర్స్ అని పిలువబడే మెటీరియల్స్ కుటుంబానికి చెందినది. ఇది ఔషధంగా, పరిశ్రమ రెండింటిలోనూ ఉపయోగించే చాలా సన్నని దారాలు మాదిరి ఉంటంఉది. ఈ ఫైబర్స్‌కి శ్వాసక్రియ కూడా ఉంటుంది. బ్యాక్టీరియాను నిరోధించేటప్పుడు గాలి, తేమను అనుమతిస్తాయి. వేగవంతమైన వైద్యం కోసం వీటిని బ్యాండేజీలుగా, కణజాల పెరుగుదలకు పరంజాగా, శరీరంలోని నిర్దిష్ట భాగాలకు మందులను తీసుకువెళ్లడానికి చిన్న డెలివరీ సిస్టమ్‌లుగా వీటిని ఉపయోగించవచ్చు. ఇది అక్షరాలా చాలా చిన్నగా ఉండే స్పఘెట్టి అని సైంటిస్టుల్లోని ఒకరైన డాక్టర్ ఆడమ్ క్లాన్సీ అంటున్నారు. ఈ సున్నితమైన ఫైబర్‌లను రూపొందించడానికి పరిశోధకులు ఎలక్ట్రోస్పిన్నింగ్ అనే సాంకేతికతను ఉపయోగించారు. అంటే పాస్తాను తయారు చేసినట్లుగా కాదు. కానీ పిండి-ఆధారిత మిశ్రమం నుంచి దారాలను లాగడానికి డౌ ప్రెస్‌కు బదులుగా వారు విద్యుత్ చార్జ్‌ని ఉపయోగించారు. తెల్ల పిండి, ఫార్మిక్ యాసిడ్ మిశ్రమంతో దీన్ని తయారు చేశారు. యాసిడ్ పిండిలోని పిండి పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుంది.

ఇది నానోఫైబర్‌లుగా మారడాన్ని సులభతరం చేస్తుంది. ఎలక్ట్రికల్ ఛార్జ్ మిశ్రమాన్ని అతి-సన్నని తంతువులుగా విస్తరించి, వాటిని మెటల్ ప్లేట్‌లో జమ చేస్తుంది. ఈ ప్రక్రియలో యాసిడ్ ఆవిరైపోయింది. ఇలా ప్రపంచంలోని అతి చిన్న స్పఘెట్టి తంతువులను (దారాలను) తయారు చేస్తారు. దీనికి పిండినే ఎందుకు తీసుకున్నారంటే.. స్టార్చ్ బయోడిగ్రేడబుల్. అందువల్లనే వైద్య అవసరాలకు దీనిని వినియోగించారు. సాంప్రదాయ పద్ధతుల ద్వారా స్వచ్ఛమైన పిండిని తీసి, స్పఘెట్టిలను తయారు చేస్తారు.

## వావ్ అనిపించే ఈ టీ రోజూ తాగితే..

## అద్భుత ప్రయోజనాలు



శీతాకాలం వచ్చేసింది. ఇప్పటికే చలి తీవ్రత ఎక్కువైంది. చల్లని వాతావరణం వల్ల ఆరోగ్యం కూడా దెబ్బతినడం మొదలైంది. దగ్గు, జ్వరం, జలుబు, ఫ్లూ, అంటువ్యాధుల సమస్యలు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో మనం ఆరోగ్యంగా ఉండానికి ఒక కప్పు వేడి వేడి అల్లం టీ తీసుకోవటం బెటర్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. నిజానికి అల్లం టీ టేస్టీగా ఉండటమే కాదు.. ఇది మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి కూడా కాపాడుతుందని చెబుతున్నారు. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచూ తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

అల్లం టీ తరచూ తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి. అల్లం టీలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. అందుకే చలికాలంలో తరచూ అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. అల్లం టీతో బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తాయి. ఆకలిని కంట్రోల్‌లో ఉండేలా చేస్తుంది. దీంతో అతిగా తినకుండా ఉంటారు. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. అల్లం టీ డయాబెటీస్ ఉన్నవారికి కూడా ఎంతో ప్రయోజనకరంగా పనిచేస్తుంది. అల్లం టీ తాగితే ఇన్సులిన్ స్థాయిలు మెరుగుపడతాయి.

## కల్తీ ఆహారం అమ్ముతూ పట్టుబడితే ఎలాంటి శిక్షలు వేస్తారో తెలుసా?





మార్కెట్లో ఏది కొన్నాలన్నా భయం వేస్తుంది. పాల నుంచి ఉప్పు వరకు కల్తీ రాయుళ్లు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. కల్తీ ఆహారం తింటే మూత్ర పిండాలు, కిడ్నీలు త్వరగా పాడైపోతాయి. ఇలాంటి ఆహారాన్ని కల్తీ మయం చేసి సొమ్ము చేసుకుంటున్న మోసగాళ్లను శిక్షించడానికి మన న్యాయ వ్యవస్థలో కఠినమైన శిక్షలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం అన్ని రకాల ఆహార పదార్థాలు కల్తీ అవుతున్నాయి. కొందరు కల్తీరాయుళు అధిక లాభాలకు కక్కుర్తిపడి ఆహార పదార్థాలను విషతుల్యం చేస్తున్నారు. దీంతో ప్రస్తుత రోజుల్లో పాల నుంచి పప్పు, ఉప్పు వరకు ప్రతిదీ కల్తీ మయం అవుతున్నాయి. ఎంత జాగ్రత్తగా ఉన్న ఏదో ఒక రూపంలో కల్తీ మన ఇంట్లోకి చేరుతుంది. పలుచోట్ల ఇలాంటి సంఘటనలు తెరపైకి వస్తూనే ఉన్నాయి. కల్తీ, ఆహార భద్రతకు సంబంధించిన విషయాల కోసం మనదేశంలో ఆహార భద్రత, నాణ్యత చట్టం కూడా తయారుచేశారు. అలాగే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కూడా కల్తీ ఆహారాలపై కొరడా విసరుతుంది. అయినా యదేచ్ఛగా కల్తీ దందా సాగుతుంది. ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా ఆహారంలో కల్తీ ఆగడం లేదు. ఈ విషయం తెలియని వారు రోజూ ఏదో ఒక రూపంలో కల్తీ ఆహారాన్ని తింతున్నారు. దీనివల్ల ఆరోగ్యం పాడవడమే కాకుండా రకరకాల రోగాలు కూడా వస్తాయి. ఆహార పదార్థాలు కల్తీ చేయడం చట్ట ప్రకారం ఎలాంటి శిక్షలు పడతాయి? ఎవరైనా నిషిద్ధమైన, కల్తీ ఆహారాలను విక్రయిస్తూ పట్టుబడితే శిక్ష ఏమిటి? ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ యాక్ట్, 2006 ప్రకారం.. ఎవరైనా కల్తీ ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడం, విక్రయించడం, పంపిణీ చేయడం వంటివి చేస్తూ పట్టుబడితే తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. నేరారోపణపై జరిమానా, శిక్ష.. ఒక్కోసారి రెండూ విధించవచ్చు. కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తే రూ.లక్ష వరకు జరిమానా విధించవచ్చు.

నేరం తీవ్రతను పరిగణనలోకి తీసుకుంటే, అటువంటి కేసులకు 6 నెలల నుంచి 7 సంవత్సరాల వరకు శిక్ష విధిస్తారు. కల్తీ ఆహారం తిన్న వ్యక్తి మరణిస్తే, కల్తీ చేసిన వ్యక్తికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు.

## ఈ నూనెను తక్కువ చేసి చూడకండి..

## ఇలా చేస్తే దెబ్బకు ఆ సమస్యలన్నీ పరార్



ఆముదం విత్తనాల నుండి తీసిన నూనె మానవ శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. దీనిని ఆముదంగా పిలుస్తారు.. ఆముదం నూనెలో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఆయుర్వేదంలో దీని గురించి ప్రత్యేకంగా వివరించారు.. ఆముదం నూనెను ఎన్నో రకాల చికిత్సలో ఉపయోగిస్తారు.. దీనిని సాధారణంగా జుట్టు మసాజ్ కోసం ఉపయోగిస్తారు. ఆముదం విత్తనాల నుంచి తీసిన నూనె (ఆముదం నూనె) మానవ శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. దీనిని ఆముదంగా పిలుస్తారు.. ఆముదం నూనెలో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఆయుర్వేదంలో దీని గురించి ప్రత్యేకంగా వివరించారు.. ఆముదం నూనెను ఎన్నో రకాల చికిత్సలో ఉపయోగిస్తారు.. దీనిని సాధారణంగా జుట్టు మసాజ్ కోసం ఉపయోగిస్తారు. ఆముదంలో కాల్షియం, ప్రొటీన్, కార్బోహైడ్రేట్, ఫ్యాటీ యాసిడ్, రిసినోలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఇందులో ఉంటాయి. దీంతోపాటు యాంటీమైక్రోబయల్.. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఇది ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్యౌషధంగా చెబుతున్నారు. అందుకే.. ఆయుర్వేదంలో ఆముదం అత్యంత ప్రభావవంతమైన నూనెగా పేర్కొంటారు. జుట్టు పెరుగుదలకు ఆముదం చాలా ఉపయోగకరంగా పరిగణిస్తారు. జుట్టు రాలడం లేదా బట్టతలతో బాధపడేవారు ఈ నూనెను తలపై అప్లై చేయడం మంచిది. ఇది మూలాలకు పోషణను అందిస్తుంది.. జుట్టును బలపరుస్తుంది.. ఇంకా దాని పెరుగుదలను మెరుగుపరుస్తుంది. ఆముదం జుట్టుకు ఎంత మేలు చేస్తుందో చర్మానికి కూడా అంతే మేలు చేస్తుంది. చర్మ వ్యాధులతో పోరాడడంలో ఆముదం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీన్ని వాడితే మచ్చలు, మొటిమలు, పొడిబారడం వంటివి పోవడమే కాకుండా స్కిన్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. ఆముదం సహాయంతో మలబద్ధకం వంటి కడుపు సమస్యలను నయం చేయవచ్చు. పొట్టలో ఇలాంటి సమస్య ఉన్నప్పుడు ఆయుర్వేద వైద్యుల సలహా మేరకు ఈ నూనెను తాగవచ్చు. ఆముదంతో పీరియడ్స్ సమయంలో నొప్పిని కూడా మహిళలు నివారించవచ్చు. నిజానికి, ఆముదం గింజల్లో ఉండే రిసినోలిక్ యాసిడ్ ఋతుస్రావం సమయంలో ఉపశమనాన్ని అందించడానికి పనిచేస్తుంది. అయితే, మీరు నిపుణుల సలహా తర్వాత మాత్రమే ఉపయోగించాలి.

## రోజుకో యాపిల్.. ఇలా తింటే రెట్టింపు లాభాలు



యాపిల్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన పండు. ఇందులో ఉండే పోషకాలు అనేక రకాల వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. రోజూ ఒక యాపిల్ తినాలని వైద్యులు కూడా సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం పూట ఖాళీ కడుపుతో యాపిల్ తినడం శరీరానికి ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. ఇందులో ప్రొటీన్, ఐరన్, పీచు, కాల్షియం, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఈ అవన్నీ తప్పనిసరి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాపిల్ తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసుకుందాం. యాపిల్స్ డైటరీ ఫైబర్ అద్భుతమైన మూలం. ముఖ్యంగా ఇది పెక్టిన్ వంటి కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి డైటరీ ఫైబర్ కీలకం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డయాబెటిక్ బాధితులు కూడా వైద్యుల సలహా మేరకు యాపిల్ తీసుకోవచ్చు. యాపిల్ ఇనుముకు మంచి మూలం. ఇది రక్తహీనతను తొలగించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. యాపిల్స్ విటమిన్ సి, పొటాషియం, వివిధ బి విటమిన్లతో సహా అవసరమైన విటమిన్లు, ఖనిజాల గొప్ప మూలం. విటమిన్ సి రోగనిరోధక పనితీరు, చర్మ ఆరోగ్యం, కణజాల మరమ్మత్తుకు మద్దతు ఇచ్చే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. పొటాషియం ఆరోగ్యకరమైన రక్తపోటు, సరైన కండరాల పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది. అదనంగా, యాపిల్స్‌లో ఉండే క్వెర్సెటిన్, కాటెచిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు కణాలను ఆక్సీకరణ నష్టం నుంచి రక్షిస్తాయి. క్యాన్సర్, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. యాపిల్‌లో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరుస్తూ ఆరోగ్యవంతంగా మార్చుతాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది. వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా యాపిల్స్ తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. యాపిల్స్‌లోని అధిక ఫైబర్, నీటి కంటెంట్ కారణంగా బరువు నిర్వహణకు దోహదపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి బెస్ట్ ఎంపిక.

# సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వేగవంతం చేయాలి,

## వరి కొనుగోళ్లను పర్యవేక్షించాలి. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ నవంబర్ 23(వుదయం ప్రతినిధి)గ్రామాల్లో మున్సిపాలిటీలలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం కలెక్టర్ బాదావత్ సంతోష్ వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు, సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని సివిల్ సప్లై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలలో అవసరమైనన్ని టార్పాలిను, ప్యాడి క్లీనర్స్ ,డిజిటల్ మెకో మీటరు, తదితర అవసరాలపై చర్చించారు.మండల స్థాయిలో తాహసిల్దార్లు, ఎంపీడీవోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా జిల్లాలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాలోని గ్రామస్థాయిలో మండలాల వారీగా సామాజిక సర్వే ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. సర్వే సమగ్ర వివరాల డాటా ఎంట్రీనీ ఆపరేటర్ల తో డాటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు.

డేటా ఎంట్రీ కోసం అవసరమైనన్ని కంప్యూటర్లు ఉన్నాయా,డాటా ఎంట్రీ ఏన్యూమరేటర్ సమక్షంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా జరగాలని, తెలియజేశారు.సర్వే పూర్తి వివరాలపై డీపీఓ నివేదికను కోరారు. సర్వే పూర్తిచేసిన ఫారాల భద్రత స్టోరేజ్ పై ఎంపీడీవో, కమిషనర్ లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు పైనే దృష్టి సారించి మంచి లక్ష్యాలను సాధించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**పలు రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ**
**విద్యార్థులు ఆహారం నాణ్యత లోపం వలన ఇబ్బంది పడకూడదని,**
**నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కు ఆదేశం**
**విద్యార్థినిలతో కలిసి సాయంకాల అల్పాహారాన్ని తీసుకున్న జిల్లా కలెక్టర్**
**దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో, శేరిపల్లి వద్ద స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ తో కలిసి నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి స్థల పరిశీలన**





నల్లగొండ నవంబర్ 23(వుదయం ప్రతినిధి): విద్యార్థులు చదువు పైనే దృష్టి సారించి మంచి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణం లోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోకి ఎలుకలు, బల్లుల వంటివి రాకుండా శుభ్రంగా ఉంచాలని, స్టాకు ఎప్పటి స్టాక్ అప్పుడే వినియోగించాలని,నిలువ ఉంచవద్దని, ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులు ఆహారం నాణ్యత లోపం వలన ఇబ్బంది పడకూడదని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతు అశోక్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల కార్యక్రమాలను, సమయాన్ని అడిగి తెలుసుకున్నారు. వంటగది శుభ్రంగా ఉండాలని చెప్పారు. డైనింగ్ ను తనిఖీ చేసి డైనింగ్ సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం దగ్గర్లో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. వంటగదిలో పరిశుభ్రతను పరిశీలించి ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సాయంకాల అల్పాహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ విద్యార్థినిలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ముఖ్యంగా భోజనానికి ముందు తర్వాత శుభ్రంగా చేతులను కడుక్కోవడం వంటివి పాటించాలన్నారు. పాఠశాలలో భోజనం, ఇతర సౌకర్యాలు బాగా కల్పిస్తుండటం పట్ల ఆమె పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణిని అభినందించారు. విద్యార్థినులు ర్యాంకులపై కాకుండా చదువుపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించారు. ఫిజిక్స్ తదితరులు సబ్జెక్టులపై ఆమె విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. బాగా కష్టపడి చదివితే మంచి ర్యాంకులు వాతనంతట ఆవే వస్తాయని ఆమె తెలిపారు. అనంతరం పక్కనే ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థినులతో అడిగి తెలుసుకున్నారు. అంతేగాక అల్పాహారం కింద ప్రతి రోజు ఇస్తున్న వివరాలు, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం గురించి అడిగారు. పాఠశాల పరిసరాలు,వంట గది,డైనింగ్ శుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఎలాంటి చిన్న లోపం రాకుండా చూసుకోవాలని, భోజనం నాణ్యత విషయంలో రాజీ పడవద్దని చెప్పారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అలాగే శేరిపల్లి వద్ద స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ తో కలిసి నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఆ తర్వాత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పరిశీలించారు. దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, తహసిల్దార్ సంతోష్ కిరణ్, తదితరులు ఉన్నారు.

# రైతు, కార్మిక హక్కులను పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు.

## మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ, తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా.



బయ్యారం(వుదయం ప్రతినిధి) నవంబర్ 23.రైతు,కార్మిక హక్కులను హరించి వేస్తూ మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక నూతన చట్టాలను తీసుకొస్తూ కార్పొరేట్, పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా పనిచేస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నల్ల చట్టాలు తీసుకురావడాన్ని నిరసిస్తూ ఈ రోజు బయ్యారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ, తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న చంద్రన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మండా రాజన్న, రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సనప పుమ్మయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను,సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం,ఇఫ్ట్ జిల్లా అధ్యక్షుడు ఎస్కె మదార్, ఇఫ్ట్ జిల్లా కోశాధికారి దొడ్డి తిరుమలేష్, ఇఫ్ట్ జిల్లా నాయకులు రాసమల్ల ఉప్పలయ్య లు మాట్లాడుతూ.......బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తామని, పంటకు ఎంఎస్పి చట్టం చేస్తామని పార్లమెంటులో ప్రకటించి మూడు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేసిందని వారు విమర్శించారు.సాక్షాత్తు పార్లమెంటులో రద్దు చేస్తామని ప్రకటించి రద్దు చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని, 44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేసిందని వారు విమర్శించారు. కార్మిక చట్టాల సవరణ పెట్టుబడిదారులకు, పరిశ్రమల యజమానులకు ఉపయోగపడేదే తప్ప కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని,తక్షణమే నాలుగు కోడ్ లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరోగ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ కొందరికే చేసిందని, మాఫీ చేయాల్సిన అవసరం ఉందనివారు అన్నారు.సీతారామ ప్రాజెక్టు నీళ్లను రోళ్లపాడు చెరువు ద్వారా బయ్యారం చెరువుకి అనుసంధానం చెయ్యాలని, కనీసపు మద్దతు ధర చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రాలలో దేశవ్యాప్తంగా జరిగే కార్మిక, రైతాంగ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనయం:బిఆర్ ఎస్. నాయకులు



గద్వాల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి)ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనయం అని జోగులాంబ గద్వాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు,పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, ఆతుకూర్ రెహమాన్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిగడ్డ ముద్దుబిడ్డ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పార్టీ నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. రక్తాన్ని దానం చేయడం అంటే మరొకరి ప్రాణాన్ని కాపాడటమేనని, అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అలాంటి దానాన్ని చేయడానికి ముందుకు వచ్చిన దాతలకు పేరుపేరునా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు,మోనేష్,శేఖర్ నాయుడు, తిరుమలేష్, గంజిపేట రాజు, కురువ పల్లయ్య, ముని మౌర్య,రాజు నాయుడు,ధరూర్ వెంకటేష్ నాయుడు,ఎస్.రాము, శ్రీరాములు,కృష్ణారెడ్డి,బాసు గోపాల్, సామేలు, లోకేష్, దోర్నాల వీరేష్,నల్లగట్ల రాముడు, దేవాన్న, రఫీ, అశోక్ గోపాల్ రెడ్డి కృష్ణ,కామేష్,శివ, నాయకులు,కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయం

## భాజపా జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి



అలంపూర్ నవంబర్ 23 (వు దయం ప్రతినిధి) మహారాష్ట్రలో కాంగ్రెస్ కి పట్టిన గతే తెలంగాణలో కూడా వడుతుందనీ,మహారాష్ట్ర మహాయుతిదేనని భాజపా జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు.మహారాష్ట్ర రిజల్ట్స్ తో ముఖ్యమంత్రి రేవంత్ కు కుర్చీ భయం పట్టుకుందన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో భాజపా నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం నందు మహారాష్ట్ర ఫలితాలపై విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,బీజేపీ కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచుకొని, టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారంటీల మోసానికి మరాఠ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. మోదీ నాయకత్వంలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని మరాఠ ప్రజలు మరోసారి డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకు న్నారని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ఓటరు మహాశయులందరికీ పేరు, పేరున ధన్యవాదములు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్ రద్దు చేస్తుందన్న అబద్ధపు ప్రచారం చేసి కుట్ర చేసిన కాంగ్రెస్ కు అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈవీఎంల గోల్ మాల్ జరిగిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఖచ్చితంగా తెలంగాణపై కూడా ప్రభావం చూపుతాయన్నారు. తెలంగాణ మంత్రులందరూ ఆలోచనలో పడ్డారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేయకపోతే వచ్చే స్థానిక, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయమన్నారు.

# వికలాంగులకు,వృద్ధులకు,వితంతువులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి


**కలెక్టర్ కార్యాలయ ఏవో కి వినతిపత్రం అందజేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి**



గద్వాల నవంబర్ 23 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శనివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా జిల్లాలోని అన్ని మండలాల్ల వికలాంగుల కమిటీ అధ్యక్షులు, వితంతువులు,వృద్ధులు పాల్గొని జిల్లాలోని పాత కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో భద్రప్ప కి విహెచ్ పిఎస్ జాతీయ కో చైర్మన్ అందే రాంబాబు,జాతీయ నాయకులు బికె రాంబాబు,ఎండి. హారఫ్, విహెచ్ పీఎస్ రాష్ట్ర నాయకులు,వి హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సుభాన్ బాషా పాల్గొని వారి వారి డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కరించే దిశగా వినతి పత్రం అందజేశారు. వీరికి మద్దతుగా ఎమ్మార్పీఎస్,విహెచ్ పిఎస్ వ్యవస్థాపక వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ర్యాలీలో పాల్గొని వికలాంగులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు,బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, అతికూర్ రెహమాన్, జిల్లా బిఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకుడు కుర్వ పల్లయ్య మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ముఖ్యమంత్రి తెలంగాణ రేవంత్ రెడ్డి రాకముందు వికలాంగులకు వృద్ధులకు, వితంతువులకు,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, వికలాంగులను వృద్ధులను వితంతులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు కరెక్టు కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు,ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం భవిష్యత్తులో తీసుకుపోయే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటూ,వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు, బిఆర్ ఎస్. పార్టీ నాయకులు, ఎమ్ ఆర్ పి ఎస్. నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టపాసులు కాలుస్తూ విజయ సంబరాలు



ఖానాపూర్,నవంబర్ 23(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం,మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి కూటమి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ జన్నారం పట్టణంలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.శనివారం వారు జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారిపై టపాసులు కాలుస్తూ స్వీట్లు పంచుకుంటూ విజయోత్సవ సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, నాయకులు కొంతం శంకరయ్య, గోలి చందు, బోడ తిరుపతి, బీజేవైఎం అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ పాల్గొన్నారు.

# ముస్లిం గ్రేవ్ యార్డ్ కు మౌలిక వసతులు కల్పించండి...



కుత్బుల్లాపూర్, నవంబర్ 23,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, మర్యాద పూర్వకంగా కలిసిన బాచుపల్లి మండల్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముస్లిం గ్రేవ్ యార్డ్ కు మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతులు రూప కల్పనకు ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఖలీల్ అహ్మద్ (ఖాన్ సాబ్), ఎం.ఏ నబీ షర్ఫీ, మహమ్మద్ సలీం, మహమ్మద్ మెహబూబ్, సయ్యద్ యూసఫ్, షేక్ తౌఫిక్, మహమ్మద్ మజీద్ ఖాన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఏపీలో అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ అరుదైన ఫీట్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తోన్న పాన్ ఇండియా సినిమా పుష్ప 2 ది రూల్ ఈ ఫ్రాంచైజీ మూవీని సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్‌తో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ విషయమేంటంటే.. బన్నీ అభిమానులు వైజాగ్‌లోని సంగం శరత్ థియేటర్‌లో అల్లు అర్జున్ భారీ కటౌట్‌ను రెడీ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం 16ఐ108 అడుగుల కటౌట్‌ను నిర్మిస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతిపెద్దది కావడం విశేషం. భారీ కటౌట్‌తో సరికొత్త రికార్డును ఖాతాలో వేసుకుంటుండగా.. ఆ కటౌట్‌ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుంది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




## అమెరికాలో 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్.. సరికొత్త రికార్డు సృష్టించబోతున్న రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ – శంకర్ – దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ చేసిన టీం తాజాగా టీజర్ కూడా విడుదల చేసింది. ఈ టీజర్ యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మూవీ టీం ప్రీ రిలీజ్ వేడుకను ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. మొన్నటివరకు తాడేపల్లిగూడెం, కాకినాడ, రాజమండ్రి ప్రాంతాల్లో ఈ వేడుకను జరుపనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలకు చెక్ పెడుతూ చిత్రబృందం బిగ్ అప్‌డేట్‌ను వెల్లడించింది. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను ఇండియాలో కాకుండా అమెరికాలోని కర్టిస్ కల్వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్ గార్లాండ్‌లో నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. దీంతో మొట్టమొదటి సారిగా ఒక ఇండియన్ సినిమా అమెరికాలో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతుడంతో ఈ రికార్డును సాధించిన మొదటి ఇండియన్ సినిమాగా రికార్డు సృష్టించనుంది.



## 'కన్నప్ప' మహాదేవ శాస్త్రి లుక్ వచ్చేసింది..

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భారీ స్థాయిలో రూపుదిద్దుకుంటోన్న చిత్రం 'కన్నప్ప' అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా డా. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు వచ్చిన అప్డేట్స్ అన్నీ సినిమాపై భారీగా అంచనాలను పెంచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టాలీవుడ్ దిగ్గజం మోహన్ బాబు 50 ఏళ్ల నట ప్రస్థానంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా 'కన్నప్ప' మూవీ నుంచి ఆయన లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. కన్నప్ప' సినిమాలో మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు నటించబోతున్నట్లుగా తెలుపుతూ.. ఓ పవర్ ఫుల్ పోస్టర్‌ని మేకర్స్ వదిలారు. ఈ పోస్టర్‌లో.. మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు గంభీరమైన లుక్ ఆకట్టుకునేలా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వదిలిన పోస్టర్స్, టీజర్ మూవీపై అంచనాలు పెంచగా, తాజాగా వదిలిన మోహన్ బాబు పోస్టర్ బజ్ క్రియేట్ చేస్తోంది. సినిమాలో ఈ క్యారెక్టర్ ఏ రేంజ్‌లో ఉండబోతోందో అనే క్యూరియాసిటీని ఈ లుక్ నెలకొల్పింది. 'కన్నప్ప' ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుందని, భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించబోతున్నామని ఇప్పటికే మోహన్ బాబు చెప్పడం.. అందుకు తగ్గట్టుగా కొత్త పోస్టర్స్ వదులుతుండటం చూస్తూనే ఉన్నాం. ఇలా వచ్చిన ప్రతి పోస్టర్ సినిమాపై క్రేజ్‌కు కారణంగా నిలుస్తోంది. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం అని మోహన్ బాబు అన్నారు. ఈ సినిమాలో మోహన్ బాబు మనవడు, మంచు విష్ణు తనయుడు అవ్రామ్ సినీ ఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు 'కన్నప్ప' సినిమాపై బజ్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. కచ్చితంగా ఈ సినిమా టాలీవుడ్‌లో ఓ మైలురాయి నిలిచిపోతుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆ డిష్ తినకుండా లక్నోను విడిచి వెళ్లలేనంటోన్న తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నాకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు ప్రేక్షకులను తన అందం, అభినయంతో కట్టి పడేసింది. 'హ్యాపీడేస్' చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముంబై భామ .. అతి తక్కువ సమయంలోనే స్టార్ నటిగా ఎదిగింది. దక్షిణాది దాదాపు స్టార్ హీరోలందరితో కలిసి నటించింది. యువ హీరోలకు ఏ మాత్రం తగ్గకుండా క్రేజ్ ఏర్పరుచుకుంది. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస చిత్రాలతో బిజీగా మారింది. తమన్నా ఓ ఫుడీ. కొత్త కొత్త ఫుడ్స్‌ను టేస్ట్ చేస్తూ ఉంటుంది. ఏ ప్రదేశానికి వెళ్లినా.. అక్కడున్న ఫేమస్ డిష్‌ను కచ్చితంగా టేస్ట్ చేయాల్సిందే. టేస్ట్ చేయడమే కాదు.. రుచికరమైన అప్‌డేట్‌లను కూడా తరచూ ఇన్‌స్టా వేదికగా పంచుకుంటుంటుంది. తాజాగా లక్నో ఫేమస్ డిష్ గురించి షేర్ చేసుకుంది ఈ మిల్కీ బ్యూటీ. ఈ డిష్‌ను టేస్ట్ చేయకుండా లక్నో నగరాన్ని విడిచి వెళ్లలేనని పేర్కొంది. ఇంతకీ తమన్నాకు ఇష్టమైన ఆ టేస్టీ ఫుడ్ ఏంటో ఊహించారా..? అదే మలై మఖన్ దీన్ని నిమిష్, మలైయో అని కూడా పిలుస్తారు. ఇది ఓ స్వీట్ శీతాకాలంలో దీన్ని ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ డిష్ లక్నోతో పాటు కాన్పూర్, వారణాసిలో కూడా ప్రసిద్ధి.





## రికార్డ్ స్థాయిలో అజిత్ కుమార్ విదాముయార్చి

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్రలో నటిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తోన్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. మరోవైపు అజిత్ కుమార్ నటిస్తోన్న యాక్షన్ డ్రామా గుడ్ బ్యాడ్ అగ్లీ అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్నాడు. టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ రెండు సినిమాలకు సంబంధించిన క్రేజీ వార్త అజిత్ కుమార్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ రెండు సినిమాల డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను నెట్ ఫ్లిక్స్ భారీ మొత్తానికి కొనుగోలు చేసిందట. విదాముయార్చి సినిమాకు రైట్స్ రూ. 75 కోట్లు పలుకగా.. గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రానికి ఏకంగా రూ. 95 కోట్లు వెచ్చించారట. ఇదే నిజమైతే అజిత్ కుమార్ సినిమాలకు మార్కెట్ ఎలా ఉందో విడుదలకు ముందే చక్కర్లు కొడుతున్న తాజా ఫిగర్ క్లారిటీ ఇచ్చేస్తోంది. ఈ లెక్కన బాక్సాఫీస్ మార్కెట్ కూడా అమాంతం పెరిగిపోవడం పక్కా అయిపోయినట్టే.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.